విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 198 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 07 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-

DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

DOWNLOAD

www.viswamvoice.com/download

దశాబ్దాల కల సాకారం..

గర్వంగా ఉంది: సీఎం జగన్

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

ప్రకాశం జిల్లా: వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది" అని సీఎం తెలిపారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే.. ?ఎన్నో దశాబ్దాలుగా కలలుగన్న మన స్వప్నాన్ని మన కళ్ల ఎదుటే ఈరోజు పూర్తయిన పరిస్థితుల మధ్య.. ఆ టన్నెల్‌లో కాస్తంత ప్రయాణం చేస్తున్నప్పుడు నిజంగా దేవుడు ఇంతటి అదృష్టాన్ని నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటాను. ?ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీరుస్తూ సాగునీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు. ఈ పూల వెంకటసుబ్బయ్య

వివరాలు 2లో..

అమేథీ నుంచి రాహుల్ గాంధీ పోటీ

అమేథీ, విశ్వం వాయిస్ న్యూస్ :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒకరు వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథీ నుంచి పోటీ చేసి బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలైన రాహుల్ గాంధీ అంతకుముందు 2002 నుంచి వరుసగా ఈ స్థానంలో గెలుపొందుతూ వచ్చారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపి అమేథీ తిరిగి వచ్చిన కాంగ్రెస్ జిల్లా అధ్యోఉడు ప్రదీప్ సింఘాల్ బుధవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అమేథీ నుంచి పార్టీ అభ్యర్థిగా రాహుల్ పోటీ చేస్తారని చెప్పారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ఆయన తెలిపారు. 2002 నుంచి 2019 వరకు అమోథీ లోక్‌సభ నియోజకవర్గానికి రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో అమేథీలో ఓటమి పాలైన రాహుల్ కేరళలోని వయనాడ్‌లో గెలుపొందారు.

కాగా..ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ మధ్య ఎన్నికల ఒప్పందం కుదరడంతో అమేథీ, రాయబరేలి స్థానాలను కాంగ్రెస్‌కు ఎస్‌పి కేటాయించింది.

త్వరలో ఢిల్లీకి పయనం

చంద్రబాబు, పవన్ భేటీ

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో భేటీ అయ్యారు. మలివిడత అభ్యర్థుల ఎంపిక సహా వివిధ అంశాలపై దాదాపు గంటన్నరపాటు ఇద్దరూ చర్చించారు. టిడిపి-జనసేన కూటమిలో బిజెపి చేరే అంశంపై గత కొంతకాలంగా

వివరాలు 2లో..

జగన్ ప్రభుత్వంపై మరోసారి వైఎస్ షర్మిల విసుర్లు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

జగన్ ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. విశాఖ విషయంలో జగన్ ప్రభుత్వం విధానాలను ఈ సందర్భంగా ఆమె తప్పుబట్టారు. పరిపాలన రాజధానిలో పాలన మొదలు పెట్టడానికి ఇన్నాళ్లు ఏం అడ్డొచ్చింది? అని ప్రశ్నించారు. పరిపాలన రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్మెంట్ అంటూ మండిపడ్డారు. ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్ అని విమర్శించారు. ఆంధ్రుల తలమానికమైన వైజాగ్ స్టీల్‌ను కేంద్రం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర

వివరాలు 2లో..

కన్నుల విందుగా బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, విశ్వం వాయిస్ న్యూస్ :

మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజైన రోజు ఐన బుధ వారంశ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి యాగశాలయందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అనంతరం లోక కల్యాణం

వివరాలు 2లో..

రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

ఏపీలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్-2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారాన్ని వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఐదేళ్లుగా రైతులకు అండగా ఉంటున్నామన్నారు. పంట నష్టపోయిన రైతులకు తోడుగా ఉంటున్నామని చెప్పుకొచ్చారు. సచివాలయ పరిధిలోనే పంటనష్టపోయిన రైతుల లిస్ట్ ఉంటుందన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు పరిహారం ఇస్తున్నాం.. రైతులకు నష్టం కలగకుండా రంగు మారినా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన చెప్పుకొచ్చారు. ఖరీఫ్-2023లో 103 మండలాలను కరువు మండలాలను ప్రకటించడమే కాకుండా.. ఆయా మండలాల పరిధిలో 14.24 లక్షల ఎకరాల్లో 33 శాతం కంటే ఎక్కువగా పంటలు కోల్పోయిన 6,59,897 మంది రైతులకు రూ. 847.22 కోట్ల పెట్టుబడి రాయితీని అందిస్తున్నాం.. మేలో కురిసిన అకాల వర్షాల వల్ల 5 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 1,892 మంది రైతులకు రూ. 5 కోట్లు కోత అనంతరం పంట నష్టపరిహారం ఇస్తున్నామని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు, గాలుల వల్ల జరిగిన పంట నష్టంతో పాటు నేల కోత, ఇసుక మేటలు కారణంగా నష్టపోయిన 4.61లక్షల మంది రైతులకు రూ. 442.36 కోట్ల పెట్టుబడి రాయితీని ఇస్తున్నట్లు సీఎం జగన్ చెప్పుకొచ్చారు. తాజాగా జమ చేసిన ఇన్‌పుట్ సబ్సిడీతో కలిపి ఈ ఐదేళ్లలో 34.41 లక్షల మంది రైతులకు రూ. 3,261.60 కోట్లు పెట్టుబడి రాయితీని వైసీపీ ప్రభుత్వం అందించింది. ఈ 57 నెలల్లో పెట్టుబడి రాయితీ కింద 22.82 లక్షల వ్యవసాయ, ఉద్యాన, పట్టు రైతుల ఖాతాలకు రూ. 1,967.02 కోట్లు నేరుగా సీఎం జగన్ జమ చేశారు.

12న వైసీపీలో చేరనున్న ముద్రగడ...?

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

గోదావరి జిల్లాలలో కీలక నేత, కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం ఈ నెల 12న వైసీపీలో చేరబోతున్నారని తెలిసింది . ఆ రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో తాడేపల్లిలో వైసీపీ కండువా కప్పుకుంటారు . ముద్రగడతో ఈసరికే వైసీపీ ముఖ్య నేతలు చర్చలు పూర్తి చేశారు. ముద్రగడ ఇంటికి తాజాగా వైసీపీ నేత జక్కంపూడి గణేష్ వెళ్లి మంతనాలు జరిపారని, అక్కడ నుంచే గోదావరి జిల్లాల వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ మిధున్ రెడ్డితో ముద్రగడకు ఫోన్ కలిపి మాట్లాడించారని తెలుస్తోంది. ముద్రగడను పార్టీలోకి సాదరంగా మిధున్ రెడ్డి ఆహ్వానించారని అంటున్నారు. దాంతో ముద్రగడ వైసీపీలో చేరికకు దాదాపుగా రంగం అంతా సిద్ధం అయింది. ముద్రగడ ఈ నెల 12న వైసీపీలో చేరడం ఖాయం అని ప్రచారం కూడా

వివరాలు 2లో..

పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు...

రూ.13.25 కోట్ల ఆదాయం

వివరాలు 2లో..

పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు...

రూ.13.25 కోట్ల ఆదాయం

540 హుండీలను వారం రోజుల పాటు లెక్కించిన అధికారులు

క్రితంసారి కంటే రూ.1.79 కోట్ల ఆదాయం ఎక్కువ వచ్చినట్లు వెల్లడి

హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీల లెక్కింపు

హైదరాబాద్? విశ్వం వాయిస్ న్యూస్ :

మేడారం సమ్మక్క సారక్క జాతర హుండీ లెక్కింపు పూర్తయింది. మొత్తం 540 హుండీలను వారం రోజుల పాటు లెక్కించారు. హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. 2022 మేడారం జాతర కంటే ఈ ఏడాది జాతరకు రూ.1.79 కోట్ల ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీలను లెక్కించారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర ఘనంగా జరిగింది. జాతర అనంతరం హుండీలను టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకువచ్చి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కించారు. నోట్లు, కాయిన్స్ కలిపి మొత్తం 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయలు వచ్చాయి. 779 గ్రాముల బంగారం, 55 కిలోల వెండి వచ్చింది. ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేశారు.

దశాబ్దాల కల సాకారం..

(మొదటిపేజీ తరువాయి)

వెలిగొండ ప్రాజెక్టును అప్పట్లో నాన్నగారు దివంగత నేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేసి మొదలు పెడితే ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను కూడా ఒక్కో టన్నెల్ దాదాపు 18 కి.మీ. పైచిలుకు ఉన్న ఈ 2 టన్నెళ్లను ఆయన కొడుకే పూర్తి చేయడం.. ఆయన కొడుకే జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్టే అన్నది ఇంతకన్నా నిదర్శనం ఏముంది. ప్రాజెక్టు మొదటి సొరంగాన్ని 2021 జనవరి 13న పూర్తి చేస్తే, రెండో సొరంగం పనులు కొద్ది రోజుల కిందటనే పూర్తి చేసి ఇవాళ జాతికి అంకితం చేస్తున్నాం. ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి మొత్తంగా 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి పరిష్కారం చూపిస్తూ రెండు సొరంగాలు పూర్తయ్యాయి వచ్చే ఖరీఫ్‌లో, జూలై-ఆగస్టులో వచ్చే నీళ్లతో శ్రీశైలం నుంచి నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకొచ్చి, నల్లమల సాగర్‌లో మళ్లీ నీళ్లు నిండుతున్న సన్నివేశం, ఈ జూలై-ఆగస్టులోనే జరగబోతోంది. దాదాపు 3 వేల క్యూసెక్కులతో మొదటి టన్నెల్ పూర్తి చేశాం. 8,500 క్యూసెక్కుల కెపాసిటీతో రెండో టన్నెల్ పూర్తయింది. శ్రీశైలంలో 840 అడుగులు దాటిన వెంటనే రోజుకో టీఎంసీని ఈ రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు నీరు తీసుకురాగలిగే గొప్ప పరిస్థితి ఈరోజుతో పూర్తయిపోయింది. ఈ జూలై-ఆగస్టులో నీళ్లు నింపే సమయానికి మరో 1200 కోట్లు ఖర్చు చేసి ఎల్ఏ ఆర్‌అండ్‌ఆర్ పూర్తి చేస్తాం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం.. ఈ రెండు టన్నెళ్లు పూర్తి కావడం. మిగిలినవన్నీ పెద్ద ఏమీ లేవు. రిజర్వాయర్ పూర్తయిపోయింది. నీళ్లు నింపడం కోసం 1200 కోట్లు ఇస్తే పుష్కలంగా నింపే కార్యక్రమం జరుగుతుంది నీళ్లు నింపే కార్యక్రమం మళ్లీ మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రెండు మూడు నెలల్లోనే ఎల్ఏ ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసి నీళ్లు నింపుతాం ఈ ప్రాజెక్టు వల్ల ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకన్నింటికీ మంచి జరుగుతుందని తెలిసినా, ఎర్రగొండపాలెం, దర్శి, గిద్దలూరు, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరు, బద్వేలు.. ఇన్ని నియోజకవర్గాలకు మంచి జరుగుతుందని తెలిసి కూడా.. ఈ టన్నెళ్లు పూర్తి చేయడంలో చంద్రబాబు హయాంలో నత్తనడకన పనులు జరిగాయి. రెండు టన్నెళ్లు ఉన్నాయి. ఒక్కోటీ 18.8 కి.మీ. పొడవు ఉంటే, దాదాపు 37.6 కిలోమీటర్ల టన్నెళ్ల లెంత్ అయితే, ఇందులో 2004 నుంచి 2014 వరకు దాదాపు 20 కి.మీ. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉరుకులు పరుగులు చేస్తూ టన్నెళ్లు పూర్తి చేసే కార్యక్రమంలో యుద్ధ ప్రాతిపదికన అడుగులు పడ్డాయి. 2014 నుంచి 2019 వరకు చూస్తే కేవలం 6.6 కి.మీ. మాత్రమే టన్నెళ్ల వర్కులు జరిగాయి.

త్వరలో ఢిల్లీకి పయనం

(మొదటిపేజీ తరువాయి)

చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే చంద్రబాబు, పవన్ ఢిల్లీకి వెళ్లే అవకాశముంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిణామాలపై నేతలిద్దరూ మాట్లాడుకున్నట్లు తెలుస్తుంది. మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు, గాలుల వల్ల జరిగిన పంట నష్టంతో పాటు నేల కోత, ఇసుక మేటలు కారణంగా నష్టపోయిన 4.61లక్షల మంది రైతులకు రూ. 442.36 కోట్ల పెట్టుబడి రాయితీని ఇస్తున్నట్లు సీఎం జగన్ చెప్పుకొచ్చారు. తాజాగా జమ చేసిన ఇన్‌పుట్ సబ్సిడీతో కలిపి ఈ ఐదేళ్లలో 34.41 లక్షల మంది రైతులకు రూ. 3,261.60 కోట్లు పెట్టుబడి రాయితీని వైసీపీ ప్రభుత్వం అందించింది. ఈ 57 నెలల్లో పెట్టుబడి రాయితీ కింద 22.82 లక్షల వ్యవసాయ, ఉద్యాన, పట్టు రైతుల ఖాతాలకు రూ. 1,967.02 కోట్లు నేరుగా సీఎం జగన్ జమ చేశారు.

జగన్ ప్రభుత్వంపై మరోసారి వైఎస్ షర్మిల విసుర్లు

(మొదటిపేజీ తరువాయి)

వహించడం మీ విజన్ అంటూ దుయ్యబట్టారు. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్ అని షర్మిల ఫైర్ అయ్యారు. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం ఇదే విశాఖపై వైసీపీ విజన్ అని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం 10 ఏళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతోందని అన్నారు.

కన్నుల విందుగా బ్రహ్మోత్సవాలు

కోసం జపాలు, పారాయణలు చేశారు.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిగాయి.అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిగాయి

పుష్పపల్లకీ సేవ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పపల్లకీసేవ జరిపించబడుతుంది. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడతాయి. తదుపరి పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీ స్వామిఅమ్మవార్లను తొడ్కొని వచ్చి వివిధపుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరుగుతుంది. కాగా ఈ విశేష సేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, పసుపు చేమంతి, కనకాంబరాలు, డ్రవోస్, అశోక పత్రాలు, కాగడాలు, గ్లాడియేలస్, అస్పెర్ గ్రాస్, జబ్రా, కార్నేషన్, ఆర్కిడ్స్, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించడం జరుగుతోంది.

మానవ జీవన విధానానికి రామాయణం దోహదం

సీతారామ కథాసుధ (యుద్ధకాండ) గ్రంథావిష్కరణలో వక్తలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

మానవ జీవన విధానం ఎలా ఉండాలో రామాయణం మనకు నేర్పుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. వాల్మీకి మహర్షి విరచిత శ్రీమద్రామాయణం ఆధారంగా సీతారామ కథాసుధ పేరుతో రచయిత, జర్నలిస్టు దీక్షితుల సుబ్రహ్మణ్యం శైలిలో అందించిన ఆరవ భాగం యుద్ధకాండ గ్రంథావిష్కరణ బుధవారం సాయంత్రం నిర్వహించారు.స్థానిక ఆనంద్ రీజెన్సీ హోటల్ పందిరి ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా పివిబి సంజీవరావు స్వాగతం పలుకగా, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ బాలాత్రిపుర సుందరి జ్యోతి ప్రజ్వలన చేసారు. రామాయణం చదవడం వలన కలిగే ప్రయోజనాలను చి. దీక్షితుల షణ్ముఖ శివానంద్ వివరించారు. యుద్ధకాండతో పాటు మొత్తం ఆరు కాండలను మూడు భాగాలుగా ముద్రించడంతో ఈ గ్రంథాలను మహా మహోపాధ్యాయ, ప్రాచార్య శలాక రఘునాథ శర్మ, రాష్ట్ర బిసి, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, ప్రఖ్యాత సినీ రచయిత మరుదూరి రాజా, సుపథ సాంస్కృతిక మాస పత్రిక ఎడిటర్ డా. వల్లూరి విజయ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ ప్రాచీన సంపద కాపాడుకోవడం మన ధర్మమన్నారు. మూడుసార్లు రామనామం జపిస్తే సహస్ర నామ ఫలితం వస్తుందని చెబుతారని గుర్తుచేశారు. రామనామ జప మంత్రం వలన వచ్చే అనుభూతి వారి వారి అనుభవాల కోణంలో చూడాలన్నారు. శ్రీరాముడు ధర్మానికి ఒక రూపంగా వాల్మీకి మనకు అందించాడని అన్నారు. రామాయణ గ్రంథ

జ్ఞానాన్ని భావి తరాలకు అందించాలన్నారు. అందులో భాగంగా దీక్షితుల సుబ్రహ్మణ్యం రాసిన రామాయణం దోహదం చేస్తుందన్నారు. అరణ్యకాండ ఆవిష్కరణకు వచ్చానని ఆయన గుర్తుచేసుకుంటూ ఇప్పుడు యుద్ధకాండ ఆవిష్కరణ సమయానికి మంత్రిగా ఉన్నానని అన్నారు. శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ రామాయణం ఎవరు ఎన్ని రకాలుగా రాసినా ఇందులో ఎన్నో రహస్యాలు ఉన్నాయన్నారు. యుద్ధం అంటే వేరే వేరే అర్థాలు చెబుతారని, అందుకే భగవద్గీతను పాశ్చాత్యులు యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నట్లుగా పేర్కొన్నట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయని ఆయన పేర్కొంటూ ఇది అర్థరహితమన్నారు. వాస్తవానికి యుద్ధకాండ అంటే విష్ణు మహా యజ్ఞంగా అయన విశ్లేషించారు. దీక్షితుల సుబ్రహ్మణ్యం రామాయణాన్ని అందించడం నిజంగా అభినంద నీయమన్నారు. మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ ఎవరి పరిధి మేరకు ఎవరు ఎలా నడుచుకోవాలో రామాయణం నేర్పిందన్నారు. రాముడు మానవుడిగా పుట్టినందుకు మానవుడిలాగానే ప్రవర్తించాడని , ధర్మో రక్షతి రక్షితః అనే రీతిలో అందరూ పనిచేయాలని ఆయన అన్నారు. ఆయా కాలాలను బట్టి అందుకు తగ్గట్టుగా రామాయణం సులభంగా రాయాలని, దీక్షితుల సుబ్రహ్మణ్యం సీతారామ కథా సుధ ద్వారా అదే పని చేసాడని ఆయన అభినందించారు. ఇది చదవడం ద్వారా వాల్మీకి రామాయణం చదివే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ త్రేతాయుగం నాటి శ్రీరామ చంద్రుని కథ..రామాయణం మానవాళికి అమృతం వంటిదని, ఆదర్శమూర్తి చరితము యావత్ మానవాళి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మానవుడు సమాజంలో ఆదర్శవంతుడిగా జీవించాలన్నా, గుర్తింపు పొందాలన్నా రామచంద్రుడి జన్మ వృత్తాంతాన్ని ప్రతీ ఒక్కరూ ఆకళింపు చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ రామాయణ గ్రంథాన్ని చదివి దానిలోని సారాంశాన్ని గ్రహించగలిగితే పరిపూర్ణ మానవుడిగా మారగలడ న్నారు. తనకు ఎప్పుడైనా చికాకుగా ఉన్నపుడు సంపూర్ణ రామాయణం సినిమా చూస్తానని తద్వారా ఉపశమనం పొందుతానని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటనను మానవుడు సమర్థవంతంగా అర్థం చేసుకుని ఉన్నతుడిగా ఎదగడానికి రామాయణం మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రచయిత దీక్షితులు సుబ్రహ్మణ్యం పామరులకు సైతం అర్థమయ్యే చక్కని వ్యవహారిక భాషలో శ్రీమద్రామాయణంలోని ఆరు కాండలు రచించడం అభినందనీయం అన్నారు. రామ నామం జపిస్తేనే ఎంతో పుణ్యం వస్తుందని, అటువంటిది రామాయణాన్ని ఒక మహా యజ్ఞంగా ఆరు భాగాలతో 'సీతారామ కథాసుధ'గా సమాజానికి అందజేయడం పూర్వజన్మ సుకృతం అని దీక్షితులను ఎంపీ కొనియాడారు. డా. హనుమంతరావు మాట్లాడుతూ దీక్షితుల సుబ్రహ్మణ్యం స్పందన చేతిరాత పత్రిక నడపడం దగ్గర నుంచి తెలుసునని, ఇప్పుడు రామాయణం రాయడం నిజంగా గొప్ప విషయమన్నారు. పలువురు ప్రముఖులు, పౌరులు హాజరయ్యారు. తొలుత రాముని పాటలతో హరి ఆర్కెస్ట్రా పిరాట్ల శ్రీ హరి అలరించారు.

12న వైసీపీలో చేరనున్న ముద్రగడ...?

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోంది. మళ్లీ 15 ఏళ్ల తర్వాత

ఇదిలా ఉంటే ముద్రగడ చివరిసారిగా 2009 ఎన్నికల్లో పిఠాపురం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి 45 వేల ఓట్ల దాకా తెచ్చుకున్నారు. గట్టి పోటీ ఇచ్చారు. ఆ తరువాత ఆయన ఏ పార్టీలోనూ చేరలేదు. పూర్తిగా కాపు ఉద్యమానికి అంకితం అయ్యారు. 2014 నుంచి 2019 దాకా సాగిన టీడీపీ ప్రభుత్వంలో కాపులను బీసీలలో చేర్చాలని కోరుతూ ముద్రగడ ఉద్యమించారు. అప్పట్లో ముద్రగడ వర్సెస్ చంద్రబాబుగా రాజకీయం సాగింది. ఆ తరువాత వైసీపీ అధికారంలోకి రావడంతో ముద్రగడ కాపు ఉద్యమానికి స్వస్తి పలికారు. ఆయన వైసీపీకి సానుకూలంగా ఉన్నారు అన్న వార్తలు కూడా గత అయిదేళ్లుగా వినిపించాయి. అయితే ఆయన వైసీపీలో చేరుతారు అని ఈ ఏడాది మొదట్లో గట్టిగా ప్రచారం సాగినా ఆయన రెండవ కుమారుడు గిరి మాత్రం తాము టీడీపీ లేదా జనసేనలో చేరుతామని ప్రకటించారు. దాంతో వైసీపీలో ముద్రగడ ఇక చేరరు అనుకున్నారు. కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముద్రగడ ఇంటికి వెళ్ళి చర్చలు జరుపుతారు అంటూ వచ్చిన వార్తలు కూడా నిజం కాకపోవడంతో తిరిగి వైసీపీ నేతలు చేసిన ప్రయత్నాల వల్ల ముద్రగడ ఫ్యాన్ పార్టీ వైపు వస్తున్నారు . ఆయన్ని పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ మీద పోటీకి దించాలని వైసీపీ ప్లాన్ చేస్తోంది. అయితే ముద్రగడ వైసీపీకి ఎన్నికల ప్రచారం చేసి పెడతానని తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లుగా చెబుతున్నారు. అలాగే రాజ్యసభ సీటుకి ముద్రగడ పేరుని కూడా ప్రతిపాదిస్తున్నారని మరో ప్రచారం సాగుతోంది. మొత్తానికి చూస్తే ముద్రగడ వైసీపీలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. గోవరి జిల్లాలో సామాజిక సమీకరణలను బ్యాలెన్స్ చేయడానికే వైసీపీ ముద్రగడను పార్టీలోకి ఆహ్వానిస్తోందని అంటున్నారు. ముద్రగడ రాకతో వైసీపీ బలమైన సామాజిక వర్గానికి అనుసంధానం అవుతుందని ఫలితంగా టీడీపీ జనసేన కూటమిని విజయన్వతంగా గోదావరి జిల్లాలలో అడ్డుకునేందుకు మార్గం సుగమం అవుతుందని వైసిపి ప్లాన్ వర్కౌట్ అవుతుందా లేదా వేచి చూడాలి...

14న ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీ విజయవంతం చేయాలి

పల్లా వెంకట నాయుడు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ఈ నెల మార్చి 14న దేశ రాజధాని ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఈ డిమాండ్లపై అన్ని పంటలకు కనీస మద్తత ధర %ఎ%2ం50 సేకరణకు చట్టబద్ధ గ్యారెంటీ ఇవ్వాలి, సమగ్ర రుణమాఫీ అమలు చేయాలి, విద్యుత్ని ప్రైవేటీకరణ చేయవద్దు, ఫ్రీ ప్రైడ్ స్మార్ట్ మీటర్లు వద్దు! లెక్కంపూడి బేరి మరణకాండలో ప్రధాన కుట్ర దారుడైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిత్రాన్ని తొలగించి విచారణ జరపాలి, యువ రైతు శుభకరం సింగ్ హత్య పై నాయి విచారణ జరపాలి. రైతు కూలీలకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలి,నాలుగు లేబర్ కోళ్లు రద్దు చేయాలి,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపివేయాలి, అన్ని రకాల ప్రముఖులకు నెలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి,ఎల్ ఏ ఆర్ ఆర్

చట్టం 2013ని అమలు చేయాలి తదితర డిమాండ్లపై జరుగు కిసాన్ మజ్దూర్ మహా పంచాయితీ విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యం లో బుదవారం ఉదయం రాజమహేంద్రవరం అంబేద్కర్ సెంటర్లో, గోకవరం బస్టాండ్,దేవిచౌక్ సెంటర్లో అఖిల భారత రైతు కూలీ సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార సభలు నిర్వహించారు.ఈ ప్రచార సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ రామ్ లీలా మైదానం లో జరుగు కిసాన్ మజ్దూర్ మహా పంచాయితీ విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మికులు ఉద్యోగులు లక్షలాదిమంది పాల్గొనే కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీకి మన జిల్లా నుండి కూడ అధిక సంఖ్యలో అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యకర్తలు, రైతులు కూలీలు కార్మిక సంఘాలు ఉద్యోగులు పాల్గొని కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కులీ సంఘం జిల్లా నాయకులు పాలెపు రామారావు,జి దుర్గారావు, పిఓడబ్ల్యూ నాయకులు భవాని, నాగమణి, గౌరమ్మ, సోమాలమ్మ, లక్ష్మి, చైతన్య నాయకత్వం వహించారు.

రాజమహేంద్రవరం రూరల్ వైఎస్సార్ సీపీలో భగ్గుమన్న దళితులు

రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచారశాఖమంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ సమక్షంలో దళితులపై దాడులు చేసిన గ్రామ నాయకులు మాల సామాజిక వర్గం వారు మాదిగ సామజిక వర్గం వారిపై దాడులు చేసారంటూ వైఎస్సార్సీపీ లో ఉన్న మాదిగ సామాజికవర్గం గ్రామ నాయకులు నిరసనగా రోడ్డపై నిరసన దీక్షను నిర్వహించారు. మాదిగలు మాట్లాడుతూ మాపై ఏంటి అధికార భలం మాపై దేనికి దాడులు అంటు మాకు న్యాయం జరగాలంటు బహిరంగ క్షమాపణ కోరుతూ గ్రామస్తులు నిరసనగా బైటాయించారు.

బీసీల సంక్షేమం మోడీ తోనే సాధ్యం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న బిసి సామాజిక సమావేశాలలో భాగంగా ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్య సాయిరామ్ ఆధ్వర్యంలో రాజమండ్రి ఆర్యాపురం నాయీ బ్రాహ్మణుల సంఘం వారితో సామాజిక సమావేశం స్థానిక బీసీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి , ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ , రూరల్ అసెంబ్లీ కో కన్వీనర్ యానపు ఏసు ,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కంది కొండ రమేష్ , నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు సి. హెచ్.పైడి రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకటలక్ష్మి మరియు పెద్ద ఎత్తున నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్య సాయిరామ్ మాట్లాడుతూనరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యాక ఒబిసి సమాజం అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారని , వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని , బీసీలకు అండగా బిజెపి మాత్రమే ఉందని , ఒబిసి కమీషన్ కి చట్టబద్ధత చేసి మోదీ ప్రభుత్వం జాతీయ వెనుకబడిన తరగతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు.

నీటి చెమ్మలేని ప్రాజెక్టుల్ని ప్రారంభిస్తున్న జగన్

ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి

గుండ్ల కమ్మ ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే.. పట్టించడం చేతకాలేదు

వెలిగొండ కట్టేశానంటే నమ్ముతారా !?

ఇరిగేషన్ డిపార్టుమెంట్ లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం!!

పిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల సూర్య భాగ్యలక్ష్మి విమర్శ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

అసలు ప్రాజెక్టే ఓ రూపానికి రాలేదు. పూర్తి కానీ.. పనులు జరగని.. కనీసం నీటి చెమ్మలేని ప్రాజెక్టుల్ని ప్రారంభిస్తున్న సీఎం జగన్ ప్రజలు నమ్మెస్థితిలో లేరని...రాబోయే ఎన్నికల్లో వైసీపీ కి ప్రజలు తగ్గిన గుణపాఠం చెబుతారని పిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల సూర్య భాగ్యలక్ష్మి హెచ్చరించారు. గుండ్ల కమ్మ ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే.. పెట్టించడం చేతకాలేదని ఎద్దేవా చేశారు. ఈ కారణంగా కొన్ని వేల మంది రైతులు నష్టపోయారు.అయినా పట్టించుకోలేదు.సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే.. టెండర్లు పిలిచిన పనులు మాత్రం ప్రారంభంకాలేదు... ఇరిగేషన్ డిపార్టుమెంట్ లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం నిలువెత్తునా కనిపిస్తూ ఉంటుంది. ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి చేసి ..ప్రజల్లో నవ్వుల పాలవుతున్న ప్రచార పిచ్చి తగ్గలేదన్నారు..

గోదావరి పరిరక్షణ సమితి సభ్యులచే ఘాట్లు శుభ్రం

రేవుల్లో చెత్తను తొలగింపు శివరాత్రి సందర్భంగా ఘాట్లు శుభ్రంగా ఉంచాలి టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

బుధవారం ఉదయం గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న రేవును శివరాత్రి సందర్భంగా గోదావరి పరిరక్షణ సమితి సభ్యులచే రేవు ఒడ్డున నీటిలో ఉన్న చెత్తను తొలగించి రేవులు భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి వీలుగా శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివరాత్రి సందర్భంగా ఉమా మార్కండేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న రేవుని శుభ్రం చేయడం జరిగిందని చెబుతూ 8 వ తారీకు మహా శివరాత్రి సందర్భంగా వేలాదిమంది భక్తులు రాజమండ్రి చేరుకొని గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి రాజమండ్రిలో గల వివిధ దేవాలయాలను సందర్శించి పూజలు చేయించుకుని వారి గ్రామాలకు ఇళ్లకు వెళతారని అన్నారు. ముఖ్యంగా గోదావరి నది గట్టు మీద ఉన్న ఉమా మార్కండేయ స్వామి, ఉమా కోటిలింగేశ్వర స్వామి గుడులు ఎంతో మహిమాన్వితమైనవి అని గోదావరిలో పుణ్య స్థానం ఆచరించితే కాశీకి వెళ్లి గంగా నదిలో స్నానం చేసి కాశీ విశ్వనాథుని దర్శించుకున్నంత

పుణ్యమని భక్తులు భావిస్తారని అందువలన గోదావరి ఘాట్లను రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు శుభ్రం చేస్తామని అన్నారు.ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లను శివరాత్రి ముందు రోజు మరియు శివరాత్రి రోజు మూసి ఉంచాలని అలా చేయడం ద్వారా గోదావరి నదిలో నీటిమట్టం రెండు నుంచి మూడు అడుగులు పెరిగి భక్తులు స్థానాలు చేయడానికి ఇబ్బంది లేకుండా వీలుగా ఉంటుందని అందుకని ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లను మూసి ఉంచేటట్లు నీటిపారుదల శాఖ సూపర్నెట్ ఇన్ ఇంజనీర్ ని కోరినారు. శివరాత్రి సందర్భంగా సీతంపేట తేతలి కనికిరెడ్డి బస్సు పెట్టర్ లో పులిహోర ప్యాకెట్లు మరియు వాటర్ ప్యాకెట్లు శివరాత్రి రోజు ఉదయం 9 గంటల నుండి పంచిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు ఎస్.వి.వి. రెడ్డి, ఎన్. అప్పారావు,కొంచాడ ఈశ్వర్, బి. అప్పారావు,ఎల్.వి.ప్రసాద్, దేశి రెడ్డి బలరాం నాయుడు,మడగల దుర్గ, వెంకట్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి వీరేశలింగం ప్రాథమిక పాఠశాల భోజన వసతులు తనిఖీ

విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువమోర్చ అధ్యక్షులు కొండేటి

ఎడిటర్ వాయిస్

అప్రమత్తతే రక్ష

వేసవిలో ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం వుందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత వాతావరణ శాఖతో పాటు, పలు అంతర్జాతీయ సంస్థలు, శాస్త్రవేత్తలు ఈ హెచ్చరికలు చేస్తున్నారు. ఎల్-నినో కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగే అవకాశం ఉందన్నది ఈ హెచ్చరికల సారాంశం. ఒకటి, రెండు నెలల క్రితమే ఈ దిశలో సంకేతాలు వెలువడ్డాయి. ఈ నెల ఒకటవ తేదీన భారత వాతావరణ శాఖ స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. పలు అంతర్జాతీయ సంస్థలు కూడా దీనినే నిర్ధారిస్తున్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు, దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనపడుతోంది. అక్కడక్కడ 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో ఏడాది కేడాది వేసవి ప్రభావం తీవ్రంగా మారుతోంది. ఈ మేరకు నివేదికలు, హెచ్చరికలు కొత్త కాదు. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నామమాత్రపు స్పందన కూడా కనిపించకపోవడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. పైగా ఇది ఎన్నికల సంవత్సరం. సభలు, సమావేశాలు, ర్యాలీలు పెద్ద ఎత్తున జరుగుతుంటాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదంతా సహజం! ఆ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. మరి ఆ ప్రజలకు రక్షణ ఎలా? ఎండలు ప్రచండమై, వడగాల్పులు ఉధృతమై, జనం పేలాల్లా వేగుతూ, పిట్టల్లా రాలే రోజులొస్తేకానీ ఆలోచించరా? ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయరా!

వాతావరణ శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణుల నుండి అందుతున్న వివిధ రకాల అంచనాలతో పాటు, ఈ వేసవికి సంబంధించి ఇప్పటికే మూడు కీలకమైన హెచ్చరికలు అందాయి. బంగాళాఖాతం, దక్షిణ భారతదేశం, అందులోనూ తెలుగు రాష్ట్రాలను ప్రత్యేకంగా ప్రస్తావించడడం ఈ హెచ్చరికల్లో కీలకమైన అంశం. మార్చి ఒకటవ తేదీన భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల్లో ఈ నెలలో ఉత్తర భారత దేశంతో పోలిస్తే, దక్షిణ భారత దేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, తీవ్రమైన వడగాల్పులు చోటుచేసుకుంటాయని పేర్కొంది. బంగాళాఖాతం మీదుగా రికార్డు స్థాయిలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అంతర్జాతీయంగా వాతావరణం, ప్రకృతి, పర్యావరణ అంశాలను నివేదించే 'సైంటిఫిక్ రిపోర్ట్స్' మ్యాగజైన్ ఫిబ్రవరి నెలలోనే హెచ్చరించింది. జూన్ నెల వరకు ఈ పరిస్థితి ఉంటుందని పేర్కొంది. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ విడుదల చేసిన మరో నివేదికలో కరేబియన్ సముద్రం, దక్షిణ చైనా సముద్రం, అమెజాన్, అలస్కాలతో పాటు బంగాళాఖాతం, ఫిలిప్పైన్స్ ప్రాంతాల్లో జూన్ నెల వరకు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని హెచ్చరించారు. ఈ నివేదికలో అభిప్రాయాలు వ్యక్తం చేసిన 90 శాతం మంది శాస్త్రవేత్తలు ఈ ఏడాది ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో పాటు సముద్ర తీర ప్రాంతాలపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొనడం దేనికి సంకేతమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా ప్రపంచ వాతావరణ సంస్థ కూడా ఇదే రకమైన హెచ్చరికలను జారీ చేసింది.

భూ తాపం కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయిన సంవత్సరంగా 2016 ప్రపంచ చరిత్రలో నిలిచిపోగా, గడిచిన 2023వ సంవత్సరం ఆ రికార్డును బద్దలు కొట్టింది. తాజాగా 2024 ఆ రికార్డును కూడా బద్దలు కొడుతుందన్న ఆందోళనలు నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి. అంటే రానున్నది కేవలం ఎండాకాలం, మండేకాలం మాత్రమే కాదు! అంతకన్నా గడ్డు కాలం! అక్షరాలా నేల నిప్పుల కొలిమిగా మారుతుందన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఈ హెచ్చరికల సారాంశాన్ని ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి. అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరా వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేసే కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే అభాగ్యులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కీలకమైన ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలి. కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఇప్పటికే విస్తృత సమావేశాన్ని నిర్వహించి, ప్రజలతో పాటు వన్యప్రాణులు, పంటల పరిరక్షణకు నిర్దిష్ట చర్యలు చేపట్టింది. మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేరళను ఆదర్శంగా తీసుకుని తక్షణమే కదలాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

రైతుకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్

ఆమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్

బుధవారం మిచౌ%శీ%గ్ తుఫాను మూలంగా సంభవించిన పంట నష్టానికి సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ నష్టపరి హార నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి తాడే పల్లి క్యాంప్ కార్యాలయం నుండి వర్చువ ల్ విధానంలో బటన్ నొక్కి రైతులు బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రతి రైతన్నకు సత్వర ఉపశమనం కలిగిస్తోం దన్నారు. అన్ని విధాలా బాసటగా నిలుస్తూ అన్నదాతను వెన్నుతట్టి ధైర్యాన్ని నింపుతోందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఈక్రాప్ బుకింగ్ ,రైతు భరోసా, వైయస్సార్ పంటల భీమా వంటి విప్లవాత్మక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నూతన ఓరవడికి నాంది పలికి రైతు పక్షపాతిగా నిలిచిందన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఏ సీజన్లో జరిగిన నష్టానికి అదే సీజన్లో పరిహారం చేతికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రబీ సీజన్ ఆరంభంలో విరుచుకుపడ్డ మిచౌ%శీ%గ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ జమ చేయడం జరిగిందన్నా రు గత ఖరీఫ్ సీజన్లో పంట చేతికొ చ్చిన తరుణంలో మిచాంగ్ తుపాను విరుచు కుపడిందని గతేడాది డిసెంబర్ మొదటి వారంలో తుపాను కారణంగా వ్యవ సాయ, ఉద్యాన పంటలకు అపారంగా నష్టం వాటిల్లిందని. జిల్లా వ్యాప్తంగా పలు మం డలాల్లో చేతికొచ్చినపంట తుపాను బారిన పడటంతో రైతులు నష్టపోయార ని. వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ శాఖల బృందాలు ఉమ్మడి గా పంట నష్టాలను లెక్కించడం జరిగిందన్నారు. ఆర్బీకేల పరిధిలో పంట నష్టం వివరాలు, రైతులు, కౌలురైతుల జాబితాలను ప్రద ర్శించి సామాజిక తనిఖీ పూర్తి చేశారన్నా రు. జాబితాను పార దర్శకంగా రూపొం దించి సమర్పించడం జరిగిందన్నారు. మిచౌ%శీ%గ్ తుఫాన్ ప్రభావంతో నష్టపో యిన రైతులకు రైతులను ఆదుకునేం దుకు మరోసారి అన్నదాతలకు సాయం అందించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు ఆ సీజన్ ముగియకుండానే పంట నష్ట పరిహారాన్ని అందజేస్తోం దన్నారు. కోనసీ మ జిల్లాలో తుఫాన్ ప్రభావంతో 23,379 మంది రైతులకు చెందిన 11,668.77 హెక్టార్ల విస్తీర్ణంలో వరి, ఉద్యాన పంటలు దెబ్బతినగా ఇన్పుట్ సబ్సిడీగా రూ.20 కోట్ల 25 లక్షలు నష్టపరిహారంగా జమ చేయడం జరిగిందన్నారు. వీటిలో వ్యవసాయ వరి పంటలకు సంబంధించి 19, 849 మంది రైతులకు చెందిన 10,503 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు దెబ్బతినగా ఇన్పుట్స్ సబ్సిడీగా రూ.17 కోట్ల 85 లక్షలు నష్ట

పరిహారంగా అందించారన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 3,530 మంది రైతులకు చెందిన 1,164 హెక్టర్ల పంటలు దెబ్బ తినగా ఇన్పుట్ సబ్సిడీగా రూ.2 కోట్ల 39 లక్షలు నష్ట పరిహారంగా అందించా రన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఏ బోసు బాబు,రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు, సహాయ సంచాలకులు కె నాగేశ్వరరావు వెంకటరామారావు, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాల ముని కుమారి, పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వక్స్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ,జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ. రైతులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా కమిటీ సభ్యులు నిర్వహించారు. మండలంలోని పసలపూడి బైపాస్ సెంటర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాఘ మాసం

బహుళ ఏకాదశిని పురస్కరించుకొని వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. పోతంశెట్టి సూర్యనారాయణ రెడ్డి సిరివెన్నెల దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలి

మండపేట నియోజకవర్గం ఆర్వో రిటర్నింగ్ ఆఫీసర్ డివిఎస్ ఎల్లారావు..

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలి,త్వరలో జరగబోయే సార్వత్రికి ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని మండపేట నియోజకవర్గం ఆర్వో (రిటర్నింగ్ ఆఫీసర్) డివిఎస్ ఎల్లారావు అన్నారు. మండల పరిషత్తు సమావేశంపు హాల్లో ఏఆర్వోలు, వివిధ విభాగాల అధికారులు, బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో ఎల్లారావు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి ఎన్నికల సంఘం నిమావళిననుసరించి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో వివిధ పార్టీల నాయకుల వత్తులు ఉంటాయని వాటిని అధికమించి ఎవరి బాధ్యతలవారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వృద్ధులు, ప్రత్యేక అవసరాలు గలవారు ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఏ ఓటు ఇన్వాల్డ్ కాకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు. వృద్ధులు, ప్రత్యేక అవసరాలు గలవారు పోలింగ్ బూత్ కొచ్చి ఓటు వేస్తామంటే అందుకు తగ్గ ఏర్పాట్లు ఉన్నాయని వారికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కట్టుదట్టమైన ఏర్పాట్లు ఉంటాయని, ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చని అవగాహన కల్పించాలన్నారు. విధి నిర్వహణలో సమస్యలు ఏమైనా ఉత్పన్నమైతే వెంటనే తమపై అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ వి కృష్ణారావు, ఎంపీడీవో కె .వెంకటలక్ష్మి, ఆర్ ఐ పంపన రామారావు,వివిధ శాఖల అధికారులు ,రెవెన్యూ సిబ్బంది, బి ఎల్ వోలు పాల్గొన్నారు.

సకల సౌకర్యాలతో సొంతింటికల సాకారం

ఇదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష

సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

పాల్గొన్న ఎమ్మెల్సీ, ఏడీసీ, మాజీ మేయర్

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ప్రైవేటు లేఅవుట్లకు ధీటుగా సకల సౌకర్యాలతో సొంతింటి కల సాకారం చేయడంతో పాటు పొందిన స్థలంపై సంపూర్ణ హక్కులు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని కాకినాడసిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురంలో 18,20,21,22 డివిజన్లకు సంబంధించి ముస్లిం కమ్యూనిటీహాలు వద్ద, 23,24,25,26 డివిజన్లకు సంబంధించి ముగ్గుపేట మెయిన్‌రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమాల్లో నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్ళు పథకంలో ఇచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మాజీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న పాల్గొన్నారు. ఆయా డివిజన్లకు సంబంధించి మొత్తం 4,988 మందికి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఇళ్ళ స్థలాల పంపిణీ, గృహనిర్మాణం గతంలో ఎప్పుడూ జరిగిన దాఖలాలు లేవన్నారు. దేశం మొత్తం మీద ఒకేసారి రాష్ట్రంలోని 30లక్షల మందికి పట్టాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ఏపీ ప్రభుత్వమన్నారు. ఇచ్చిన అన్నిపట్టాలను మహిళల పేరుతోనే ఇవ్వాలని సీఎం నిర్ణయం తీసుకున్నారన్నారు. పైగా ఇచ్చిన స్థలాల్లో ఇళ్ళ నిర్మాణం, ప్రైవేటు లేఅవుట్లకు ధీటుగా అభివృద్ధి చేయడం, స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేసి అప్పగించడం వంటి చర్యలు సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో వేగంగా ఇళ్ళు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, రాష్ట్ర వక్స్ బోర్డు మాజీ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, మాజీ కార్పొరేటర్‌లు మీసాల దుర్గాప్రసాద్, బొర్రా రమణ, వెలమల మల్లేశ్వరరావు, భీమరాజు, కొప్పనాతి నాగ సత్యనారాయణ, నల్లబెల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం-ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్

రావులపాలెం నుండి అమలాపురం వెళ్లే ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి వివరాలు బుదవారం సాయంత్రం పెంకులపాటి గురువు సమీపంలో ఎదురు ఎదురుగా వస్తున్న మోటర్ సైకిళ్లు డీకొని ఒకరు మృత్యు వాత పడగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరణించిన వ్యక్తి గోదశి ఫణీంద్ర కుమార్ గా గుర్తించారు, వయస్సు 30 సం లు తండ్రి పేరు ఆది పట్టాభి రామయ్య(బాబ్జి) .ఈ ప్రమాదంలో మరో ఇద్దరు వ్యక్తులు గాయ అయ్యాయి వారిని కొత్తపేట ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకుని వెళ్లగా మెరుగైన వైద్యం కోసం రాజమండ్రీ తరలించారు గాయపడిన వ్యక్తులు కళ్యాణం సాయి కుమార్, కళ్యాణం ఏసు బాబు గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియవలసి వుంది

మహిళల వ్యవహార శైలి, వేషధారణ బాగా ఉండాలి

మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలపై అవగాహన

న్యాయవాది బి. పద్మావతి, టి కే విశ్వేశ్వరరెడ్డి,

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

బుధవారం ఉదయం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో స్థానిక రత్నంపేట స్లమ్ ఏరియాలో ప్రత్యేక సేవ శిబిరం 6 వ రోజులో భాగంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లాయర్ బి. పద్మావతి మహిళలపై జరుగుచున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు గురించి మాట్లాడుతూ మహిళల వ్యవహార శైలి, వేషధారణ బాగా ఉండాలని అవి సరిగా ఉన్నప్పుడే ఎదుటివారు మనల్ని కామెంట్ చేయడానికి అవకాశం ఉండదని అలాగే మన భారత దేశంలో స్త్రీలు ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే ప్రతి మహిళ ఉన్నత చదువులు చదువుకొని పీ.వీ. సింధు, కల్పనా చావ్లా వంటి వారిలా

తయారవ్వాలని కోరారు. ప్రతి మహిళ త్రిబుల్ హెచ్ ఫార్ములాని పాటిస్తూ ప్రతి మనిషి ఆలోచించడానికి ఒక తల, అనుభూతి చంద్రానికి ఒక హృదయం సహాయం చేయడానికి రెండు చేతులు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పద్మావతి గారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కు పుస్తకాలు బహుకరించారు. కళాశాల సెక్రటేరి మరియు కరస్పాండెంట్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ మనకి నిజమైన సంతోషం ఎందులో ఉంటదో అది వెతుక్కోవాలని దానికి తగ్గట్టుగా ఎదుటివారికి కూడా సహాయపడేలా జీవించాలని మీకు ఇష్టమైన దైవం మీద నమ్మకం పెట్టుకొని కృషి చేసినప్పుడే మహిళలందరూ ఉన్నత స్థానానికి చేరుకుంటారని అందువలన మహిళలు ఆ దిశగా పయనించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ముఖ్య అతిథిగా వచ్చిన లాయర్ పద్మావతి కి ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళ చదువుకున్నప్పుడే ఆ కుటుంబం అంతా బాగుంటుందని తద్వారా సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుందని అందరికీ మొదటి గురువు తల్లి అని చెబుతూ ప్రతి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ సేవా భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు రికార్డులు పట్టుకొని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు పై మున్సిపల్ కాలనీ దగ్గర ఉన్న రత్నంపేట స్లమ్ ఏరియాలో ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో జరుగుగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 పి.ఓ డి.వి. వెంకటరావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే.ఎన్.వి సుధారాణి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 07 మార్చి 2024

04

www.viswamvoice.com

తెలుగుదేశం, జనసేన పొత్తులో భాగంగా..

పి.గన్నవరం నియోజకవర్గ

ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు..?

పి. గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:

పి గన్నవరం నియోజకవర్గం గతంలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా దిండిలో జరిగిన కార్యక్రమంలో పి గన్నవరం జనసేన జెండా ఎగురుతాదని అనడంతో నియోజవర్గం లోని జనసేన నాయకుల్లో ఉత్సాహం వెలువెత్తింది అయితే తెలుగుదేశం జనసేన పొత్తులో భాగంగా టిడిపి పార్టీ నుండి సరిపెల్ల రాజేష్ (మహాసేన రాజేష్) ను తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించడంతో స్థానికుడు కాకపోవడంతో నియోజవర్గంలోని గ్రామాలు కూడా తెలియని రాజేష్ కి మేము సహకరించమని రెండు పార్టీలోని వ్యతిరేకత ఏర్పడడంతో మహాసేన రాజేష్ తనకు తానుగా తప్పుకున్నట్లు వార్తలు వచ్చిన?తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టిలో పి గన్నవరం అభ్యర్థి రేసులో రాజేష్ ఉన్నట్టు సమాచారం.

పి గన్నవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా ప్రకటించబడిన స్థానికుడైన పి గన్నవరం మండలం ఊడిమూడి లంక గ్రామానికి చెందిన గిడ్డి సత్యనారాయణ హైదరాబాద్ పోలీస్ సిటీ కమిషనరేట్ లో ట్రెజరీ ఆఫీసులో అకౌంట్ ఆఫీసర్గా వర్క్ చేస్తున్న గిడ్డి సత్యనారాయణ ఈ మధ్యకాలంలోనే వాలంటరీ రిటర్మెంట్ తీసుకుని జనసేనపార్టీలో జాయిన్ అయినా వెంటనే పి గన్నవరం జనసేన పార్టీ ఇంచార్జ్ గా పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు అప్పటినుండి తనదైన శైలిలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమా చేస్తూ ప్రజలతో మమేకమవుతూ జనసేన పార్టీని ఎంతో ఎత్తుకు తీసుకెళ్లారు ఈ తరుణంలో నాలుగున్నర సంవత్సరాలలో జనసేన పార్టీకి ఇన్చార్జి లేకపోయినా గిడ్డి సత్యనారాయణ రాకతో జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది ఈ తరుణంలో గిడ్డి సత్యనారాయణకు పొత్తులో భాగంగా పి గన్నవరం నియోజవర్గ ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తారని జనసేన శ్రేణుల్లో ఎన్నో ఆశలు నెలకొన్నాయి కానీ జనసేన టిడిపి పొత్తులో భాగంగా ఈ టిక్కెట్ తెలుగుదేశానికి కేటాయించడంతో జనసేన శ్రేణుల్లో నిరుత్సాహంగా వేలివెత్తింది. పి గన్నవరం నియోజవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి రేసులో 22 మంది పోటీ చేసే అభ్యర్థులు ఉన్న సరైన నాయకుడు ముందుకు రాకపోవడంతో ఈ టిక్కెట్ ఎవరు వెళుతుందో తెలుగుదేశం జనసేన కార్యకర్తల్లో ఆలోచన నెలకొంది

అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవంలో డా. అడ్డాల మిత్రబృందానికి సత్కారం

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ వృద్ధుల సంక్షేమ ఆశ్రమంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడ ఐడిఎ సభ్యులు డా. అడ్డాల సత్యనారాయణ,డా. ప్రతిభ, డా. నాగేంద్ర, డా. కృష్ణంరాజులను ఇండియన్ రెడ్ క్రాస్ వృద్ధుల సంక్షేమ ఆశ్రమంలోని వృద్ధులకు ఉచితంగా కృత్రిమ దంతాల సెట్ లను అమర్చినందుకుగా ను ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా సొసైటి చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ.. గత సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యాన జరిగిన దంత వైద్య శిబిరంలో మా ఆశ్రమంలోని వృద్ధులందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించి 12మందికి దంతాలు లేక ఆహారం తీసుకోవటానికి తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని, వారందరికి కృత్రిమ దంతాలను ఏర్పాటు చేసి పెడతానని మాటిచ్చి, వారి తోటి దంత వైద్య మిత్రబృందంచే ఈ రోజు అందరికి అమర్చటం జరిగిందని ఆయన అన్నారు. ఈ రోజున వీరందరూ ఆహారం చక్కగా తీసుకుంటున్నారని తెలిపారు. లయన్ ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. కాకినాడ ఐడిఎ సభ్యులు చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమం ఎంతో పుణ్యప్రదమైనదని, వృద్ధాప్యంలో దంతాలు లేక ఇబ్బంది పడుతున్న వీరందరికీ కృత్రిమ దంతాలను అమర్చి వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగు పరచినందుకు డా అడ్డాల సత్యనారాయణ, డా నాగేంద్ర, డా ప్రతిభ, డా కృష్ణంరాజుల సేవలు అభినందనీయని కొనియాడారు. రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ.. ఈ రోజున ఇంత మంచి కార్యక్రమం అత్యంత విజయవంతంగా పూర్తి చేసినందుకు చాలా ఆనందంగా ఉన్నదని, ఈ ఆశ్రమంలో ఉన్న అందరికీ ఆరోగ్య పరంగా ఏ అవసరమైనా, మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు, లయన్స్ సభ్యులు, ఐడిఎ సభ్యులు, ఆశ్రమంలోని పెద్దలు పాల్గొన్నారు.

రంగ రంగ వైభవంగా శివరాత్రికి ముస్తాబు అవుతున్న శివాలయాలు

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవమ్మంగి మండలంలో వివిధ గ్రామాలలో మహాశివరాత్రికి శివాలయాలు ముస్తాబ్ అవుతున్నాయి, రాజవొమ్మంగి లో కొలువితీరిన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రికి తరలివచ్చే భక్తులకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ తెలిపారు, అదేవిధంగా రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామ శివారులో కొండ కోనల నడుమ, ఆహ్లాదకర వాతావరణంలో, ప్రకృతి అందాల చెంత, కొండగుహల్లో 200 సంవత్సరాల క్రితమే స్వయంభూ గా వెలసిన జడ్డంగి భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేసి స్వామివారి అనుగ్రహం ప్రతీ ఒక్కరూ జడ్డంగి మహాశివరాత్రి సందర్భంగా జరిగే కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం 4గంటలనుండి భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి ఆలయం దర్శనాలు అభిషేకాలు. మధ్యాహ్నం 1.00గంట వరకూ. ఆలయ ప్రాంగణంలో కొంగర బాబ్జీదొర బ్రదర్స్ వారిచే అన్నసమారాధన జరుపబడును. శుక్రవారం రాత్రి 10 గంటలనుండి జడ్డంగి గ్రామ వీధుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు..శనివారం ఉదయం 5గంటల వరకూ. ఊరేగింపులో బడదనాంపల్లి బాబూరావ్ వారిచే మ్యూజికల్ బ్యాండ్ కోలాట ప్రదర్శన, అఘోరా వేష ప్రదర్శనలు, కారువా మేళ నృత్య ప్రదర్శన జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు,

కత్తిపూడిలో భాజపా ప్రజాపోరు యాత్ర

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి కొత్తూరులో పార్టీ ప్రజా పోరు యాత్రను బుధవారం సాయంత్రం నిర్వహించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి లోవరాజు ఈ యాత్రలో పాల్గొని మోడీ చిత్ర పటాల క్యాలెండర్లు, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం వీధి సమా వేశాన్ని నిర్వహించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. వికసిత భారత్ సంకల్పంతో కర్తవ్య నిర్వహణ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజలు పూర్తి మద్దతు తెలిపితే 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం 3 వ స్థానానికి చేరేలా మోడీ అభివృద్ధి చేస్తారని లోవరాజు ప్రజలకు తెలిపారు. పేదలు, యువత, అన్నదాతలు, మహిళల అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బాలిపల్లి చక్రధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ వ్యయం మొత్తం పూర్తిగా భరిస్తున్న జగనన్న ప్రభుత్వంలిపేదలకు ఒక స్థిరాస్థిగా జగనన్న ఇంటి స్థలాలు

కొత్తపేట మార్చి 5. విశ్వం వాయిస్ న్యూస్.గతంలో మాదిరి కాకుండా ఇంటి స్థలాలపై పూర్తి హక్కులు లబ్ధిదారులకే ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ వ్యయం మొత్తం పూర్తిగా భరిస్తున్న జగనన్న ప్రభుత్వం.నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా లబ్ధిదారులకు అందచేసిన ఇంటి స్థలాలు పేద కుటుంబాలకు ఒక స్థిరాస్థిగా నిలవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి అందిస్తుంది అని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా ప్రభుత్వం నిలిచి అన్ని సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే అందచేస్తుంది అని అన్నారు. పేదలకు ఇంటి స్థలాలు అందచేయడానికి ఎంతో వ్యవప్రయాసలకోర్చి ప్రతిపక్షాలు సృష్టించిన ఎన్నో అడ్డంకులను దాటుకుని నేడు నియోజకవర్గంలో 17000 మందికి పైగా లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు అందించామని చిర్ల జగ్గిరెడ్డి తెలియచేశారు. ప్రతీ ఒక్కరికీ రిజిస్ట్రేషన్ చేసి ఇంటి స్థలం అందచేస్తామని దానిలో భాగంగా కొత్తపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 2831 మంది లబ్ధిదారులకు వారి ఇంటి స్థలం రిజిస్టర్డ్ డాక్యుమెంట్ అందచేయడం జరిగింది అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క ఇంటి స్థలం ఇచ్చిన పాపాన పోలేదు కానీ పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే వాటిపై అక్కసు వెళ్లగక్కడానికి మాత్రం ముందు వరుసలో ఉంటున్నారని, గతంలో జన్మభూమి కమిటీల మాదిరి కమీషన్లు తీసుకోకుండా జగనన్న ప్రభుత్వం ఇంటి స్థలాలు పేదలకు ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేసేసరికి టీడీపీ వారికి మతులు భ్రమించాయని చిర్ల ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీసీల ఓట్ల కోసం బాబు, పవన్ కొత్త డ్రామా..

- గత టీడీపీ హయాంలో బీసీలకు బాబు చేసిందేమిటి?
- రాజకీయంగా, ఆర్థికంగా చేసిందేమీ లేదు..
- బీసీలకు వెన్నుదన్నుగా ఉన్నది జగన్మోహన్ రెడ్డి..
- మీడియా సమావేశంలో ఎం.పీ భరత్.

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఎన్నికలు వస్తేనే బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపించే టీటీడీ చంద్రబాబు మరోసారి కల్లబొల్లి మాటలతో నమ్మించి నిట్టనిలువునా మోసం చేసేందుకు సిద్ధ పడుతున్నాడని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి 'జయహో' బీసీ సభలో టీటీడీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ సంయుక్తంగా 'బీసీ డిక్లరేషన్' పేరుతో మరోసారి బీసీలను మోసం చేసేందుకు కొత్త నాటకానికి తెర తీశారని విమర్శించారు. గతంలో 14 సంవత్సరాల పాటు సీఎంగా చేసినప్పుడు చంద్రబాబుకు బీసీల సంక్షేమం, వారి ఉన్నతి కనబడలేదా అని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల సంక్షేమానికి, రాజకీయ పదవులు ఇవ్వడంలో ముందున్నారని అన్నారు. ఇప్పుడు టీటీడీ, జనసేన బీసీ డిక్లరేషన్, బీసీల డీఎన్ఏ టీడీపీలోనే ఉందంటూ పచ్చి అబద్ధాలు, దగాకోరు మాటలు మాట్లాడితే నమ్మే పరిస్థితుల్లో బీసీలు లేరన్నారు. గత టీడీపీ హయాంలో బీసీలకు మీరు చేసిన సంక్షేమం, వైఎస్సార్ సీపీ హయాంలో జగనన్న చేసిన సంక్షేమంపై బహిరంగా చర్చించేందుకు చంద్రబాబు సిద్ధమేనా అని ఎంపీ భరత్ సవాల్ విసిరారు. నేను ఒక ప్రజాప్రతినిధిగా కాదు..బీసీ వ్యక్తిగా ఈ సవాల్ విసురుతున్నా.. స్వీకరించగలరా అని ప్రశ్నించారు. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనేది పెత్తందారీ మనస్తత్వం గల చంద్రబాబు గుణమని, అందుకే కుల వృత్తి చేసుకునే నాసిరకం పరికరాలు అందజేసి, దాంట్లో కూడా కోట్లాది రూపాయలు పక్కదారి పట్టించిన ఘనత చంద్రబాబుది అన్నారు. బీసీల సంక్షేమానికి, వారిని రాజకీయంగా పైకి తీసుకు రావడంలో జగన్మోహన్ రెడ్డికి సాటి మరొకరు లేరన్నారు. 5 డిప్యూటీ సీఎంలను నియమిస్తే.. దాంట్లో నాలుగుర్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నియమించిన ఘనత జగనన్నది అన్నారు. 3 శాతం ఉన్న కమ్మ సామాజిక వర్గానికి 21 సీట్లు, 55-60 శాతం ఉన్న బీసీలకు 18 సీట్లు ప్రకటించారని..ఇదేనా సామాజిక న్యాయమని సూటిగా ఎంపీ భరత్ ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చినన్ని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు టీటీడీ, జనసేన ఇవ్వగలవా అని ఎంపీ చాలెంజ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక రాజమండ్రి లోక్‌సభ స్థానాన్ని తొలిసారి బీసీకి ఇచ్చి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. ఇప్పుడు రాజమండ్రి రూరల్, అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానాలలో అభ్యర్థులుగా బీసీలకు జగనన్న అవకాశం కల్పించారని..ఆ దమ్ము మీకుందా అని ప్రశ్నించారు. బీసీలకు లక్షా, 50 వేల కోట్లు ఇస్తామంటున్న చంద్రబాబు.. ఆయన సీఎంగా ఉన్నప్పుడు సంవత్సరానికి రూ.10 వేల కోట్లు చొప్పున 5 సంవత్సరాలలో రూ.50 వేలు ఖర్చు చేస్తామని చెప్పిన పెద్ద మనిషి.. 'ఆదరణ' పథకం పనిముట్లు కొనుగోలు పేరుతో రూ.19 వేల కోట్లు..అవి కూడా నాసిరకం వస్తువులు అందించారని ఆరోపించారు. ఆ రూ.19 వేల కోట్లలో కూడా భారీ అవినీతి జరిగిందన్నారు. చేతి వృత్తుల పరికరాలు అంటే ఎవరి కులం వారు చేసుకోవాలే కానీ, బాగా చదువుకుని ఉన్నత చదువులు చదువుకోకూడదా చంద్రబాబు గారూ అని ఎంపీ భరత్ ప్రశ్నించారు. చట్ట సభలలో మీతోపాటు బీసీలు కూర్చో కూడదా అని ప్రశ్నించారు. మళ్ళా బీసీల కోసం లక్షా, 50 వేల కోట్లు కేటాయిస్తామని ఎర వేస్తున్నారా అని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాలలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. ఒక లక్షా, 70 వేల కోట్లు బీసీ మహిళల బ్యాంకు అకౌంట్లలో నేరుగా జమ చేశారని తెలిపారు. రజకులు, వడ్డెర కులస్తులను ఎస్టీలుగా మారుస్తామని చంద్రబాబు చెబుతున్నారని, ఆయన 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో, 14 ఏళ్ళపాటు సీఎంగా ఉండగా ఎందుకు రాలేదని ఎంపీ భరత్ ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 33 శాతం ఇస్తామని చంద్రబాబు అంటున్నారు...కానీ జగనన్న 33 శాతం కంటే ఎక్కువే స్థానిక సంస్థలలో బీసీలకు అవకాశం కల్పించారని చెప్పారు. వైసీపీ 10 శాతం తగ్గించిందని చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారన్నారు. దీనిపై చర్చకు టీటీడీ చంద్రబాబు రాగలరా..నేను నిరూపిస్తా అన్నారు. జగనన్న 'ది సక్సెస్ ఫుల్ సీఎం'గా ప్రజలచేత గుర్తింపు, అభిమానం పొందారని, మరో 30 సంవత్సరాల పాటు ఏపీ సీఎం జగనన్నే అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి బ్యాక్ బోన్ గా బీసీలు ఎప్పుడూ ఉంటారని, బీసీలకు అన్నగా జగనన్న ఉంటారన్నారు. కేవలం ప్రజలను వంచించేందుకే ఇటువంటి డిక్లరేషన్స్ అని ఎంపీ భరత్ వ్యాఖ్యానించారు.

రాజవొమ్మంగిలో ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలు

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల విశ్వం వాయిస్ న్యూస్

కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభం అయిన ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష ప్రారంభం కాగా విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే చేరుకున్న విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్ లోపలికి అనుమతించారు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను లోపలికి అనుమతించబోమని అధికారులు ముందే ప్రకటించడంతో పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు దూర ప్రాంతాలకు చెందినవారు ఎనిమిది గంటలకే కేంద్రాలకు చేరుకుంటున్నారు.మరోవైపు విద్యార్థులను వారి తల్లిదండ్రులు బైకులపై ఆటోల్లో తీసుకొని వస్తున్నారు విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ పెన్ను అట్ట తప్ప ఎలాంటి ఇతర వస్తువులు లోపలికి అనుమతించలేదు మొదటి ఏడాది పరీక్ష రాస్తున్నదంతో విద్యార్థుల వెంట తల్లిదండ్రులు వచ్చి శుభాకాంక్షలు చెప్పి పంపించారు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిఘా నీడలో జరుగుతున్నాయి ఈ నెల 1 నుంచి 20వ తేదీ వరకు కొనసాగుతాయి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నారు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలుగా గుణ్ణం, పేరాబత్తుల,

కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్

,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలుగా కాకినాడ నగరానికి చెందిన గుణ్ణం చంద్రమౌళి, మాజీ జడ్పీటీసీ టిడిపి సీనియర్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, నియమితులయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు

బుధవారం నాడు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. మూడు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న చంద్రమౌళి, రాజశేఖర్ ఇరువురు గత నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్షంలో టిడిపి తరపున అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి 'బాదుడే బాదుడు', 'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి..' టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' కార్యక్రమాలను కాకినాడ జిల్లాలో విజయవంతం చేయడంలో గుణ్ణం, పేరాబత్తుల, కీలక పాత్ర పోషించారు. అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లకు అత్యంత సన్నిహితులైన విరిద్దరు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలుగ బాధ్యతలు అప్పగించడం పట్ల టిడిపి వర్గాల్లోనే కాక జిల్లాలో అన్ని వర్గాల నుండి హర్షా%శీ%వ్యక్తం చేస్తున్నారు

ఎన్నికల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలకు సంపూర్ణ అవగాహన

సిటీ ఈఆర్వో, కమిషనర్ జే.వెంకటరావు
రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఎన్నికల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలకు సంపూర్ణ అవగాహన ఎంతో అవసరమని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ జే.వెంకటరావు పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ పై ఈఆర్వో సోమవారం సమావేశమై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఆయన సమావేశానికి హాజరైన ప్రతినిధులకు

వివరించారు. అలాగే ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను ఎలా సమర్పించాలి? నామినేషన్ దాఖలు చేసే సమయంలో తాజాగా విడుదలైన మార్గదర్శకాలను వివరించారు. సువిధ యాప్,పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని తెలియజేశారు . 80 ఏళ్ళు దాటిన వృద్ధులు, పోలింగ్ బూత్‌కు రాని వారిని, 40శాతం వైకల్యంతో బాధపడేవారిని గుర్తించి బిఎల్‌వోల ద్వారా నివేదిక సిద్ధం చేశామన్నారు. వీరందరి ఇళ్ళ విద్దకు వెళ్ళి హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓట్లు వేయించే విధానాన్ని నాయకులకు తెలియజేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు తోడ్పాటు అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. సందర్భంగా హాజరైన నాయకుల సందేహాలను ఈఆర్వో నివృత్తి చేశారు. అలాగే ఈవీఎంల పనితీరుపై కూడా వీరందరికీ ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. సమావేశంలో బెజవాడ బాబి(వైఎస్ఆర్‌సీపీ), గట్టి సత్యనారాయణ(బీజేపీ), మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్(టిడిపి), ఏఈ ఆర్వోలు సీతాపతిరావు, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధేయ్యంగా గొల్లపల్లి అశోక్

యానాం విశ్వం వాయిస్ న్యూస్: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం శివారు కనకాలపేట గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద నుండి ఆదిఆంధ్రాపేటకు వెళ్ళే రహదారి ప్రజా పనుల శాఖా నిధులు సుమారు ఇరవై ఒక లక్షల ముప్పై వేల రూపాయలుతో రోడ్డు నిర్మాణ పనులుకు యానాం ఎమ్మెల్యే

గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అమృత హస్తాలుతో ప్రత్యేక పూజలు నిర్వహించి సంఖుస్థాపన చెయ్యడం జరిగింది.ఈసందర్భంగా అశోక్ అధికారులుతో మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.గ్రామస్థులు యువత అశోక్ ను సత్కరించి క్రృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో పరిపాలనాధికారి ముని స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖరన్,అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

ఇలా దమ్ముతో చెప్పే ముఖ్యమంత్రి వేరెవ్వరుండరు...!

3,885 రిజిస్ట్రీ ఇండ్ల దస్త్రాల పంపిణీకి శ్రీకారం

110 స్థలాలకూ రిజిస్ట్రీ పూర్తి కాలేదు.... దస్త్రాలను పంచిన ఇంఛార్జి నేత వరుపుల

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

మీకు ప్రభుత్వం మేలు చేస్తేనే... మీకు న్యాయం చేసి ఉంటేనే... ఈ ఎన్నికల్లో కూడా మాకే ఓటెయ్యండి... లేకుంటే ఓటెయ్యొద్దు... అని ధైర్యంగా చెప్పుతున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్ మోహన్ రెడ్డి తప్ప భారత దేశంలో వేరే ముఖ్యమంత్రి ఎవ్వరూ ఉండరని ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు - పేదలు అందరికి ఇళ్ళ స్థలాల పంపిణీ పథకంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అన్నవరం మినహాయించి వేళంగి, ధారమల్లాపురం, పోలవరం, అంకంపాలెం, పెదమల్లాపురం, యరకాపురం, శృంగధార, సిద్ధివారిపాలెం, గౌరంపేట, జగన్నాధపురం, గొంధికొత్తపల్లి, వాడ్రేవు వెంకటాపురం, ఎస్.జగ్గంపేట, అచ్చంపేట, గొంధి, రాజారం, శంఖవరం, కొంతంగి, నెల్లిపూడి, వజ్రకూటం, కత్తిపూడి, సీతయ్యమ్మపేట, మండపం... ఈ 23 గ్రామాలకూ కలపి 3,995 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యాయి. వీటిలో 3,885 కుటుంబాలకు ఆయా సచివాలయాల్లో ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ 06.03.2024 నాటికి పూర్తి అయ్యింది. ఐతే మరో 110 కుటుంబాలకు వివిధ కారణాల వల్ల రిజిస్ట్రేషన్లు పూర్తి కాలేదు. రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యిన 3,885 కుటుంబాలకూ రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 10.30 గంటలకు చేపట్టారు. మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో తాహసిల్దార్ రాజకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ పట్టాల పంపిణీ సభకు ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి నేత వరుపుల సుబ్బారావు ప్రసంగించారు.

2029 లో ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఈ నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో ప్రజలకు ఏం మేలు చేసిందో ఆ మేలును అందుకున్న లబ్దిదారులుగా మా కన్నా మీకే బాగా తెలుసని వరుపుల గుర్తు చేశారు. ఇప్పటికే మండలంలోని 3,885 కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలు ఇస్తే వీటిలో సీతయ్యమ్మపేట, నెల్లిపూడి, కొంతంగి గ్రామల్లో 1,008 లబ్దిదార కుటుంబాలు ఇళ్ళను నిర్మించు కున్నాయని ప్రకటించారు. ఇదే గాకుండా మండలం మొత్తం మీద మరో 800 మందికి ఇళ్ళ స్థలాల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీరికి కూడా అనుమతి వస్తే... వీరందరికీ కూడా రాబోయే రోజుల్లో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం మంజూరుకు కృషి చేసి, ఇళ్లను నిర్మించుకునేందుకు, ప్రభుత్వ పరంగా అందే మిగతా సౌకర్యాల కల్పనకు కూడా ప్రభుత్వ అధికారులు తప్పకుండా బాధ్యత తీసుకుంటారని, మీకు అన్ని విధాలా సహకరిస్తామని మాజీ ఎమ్మెల్యే వరుపుల హామీ ఇచ్చారు. గతంలో జగన్ మీకు ఇచ్చిన ఈ ఇళ్ళ స్థలాల పట్టాల తాలూకు భూములకు ప్రస్తుతం ప్రభుత్వం తాజాగా రిజిస్ట్రేషన్ చేస్తోంది. ఆ రిజిస్ట్రీ దస్త్రాలనే మీకు అందజేస్తున్నాం. అత్యవసరమైతే మీరు ఈ ఇళ్ళ స్థలాల పట్టాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకుని అప్పులు కూడా పొందొచ్చని లోగడ ప్రభుత్వం చెప్పిన మాటనే వరుపుల మరోమారు గుర్తు చేశారు. గతంలో ఈ నియోజకవర్గం నుంచి రెండు దఫాలు ఎమ్మెల్యేగా సేవలు అందించాను. ఇక మూడో దఫాగా కూడా ఈ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసే అవకాశాన్ని జగన్ నాకిచ్చారు. గతంలో కాకినాడ ఎంపీ అభ్యర్థిగా మూడు సార్లు పోటీచేసి పాపం చలమలశెట్టి సునీల్ ఓడిపోయారు. ఆయన ఇప్పుడు మన పార్టీ నుంచి కాకినాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మీరు అందరూ కూడా తప్పకుండా మమ్మల్నీ, జగన్ను ఆశీర్వదించి అత్యధిక ఓట్లతో గెలిపించాలని వరుపుల సుబ్బారావు కోరారు. ఎంపీపీ. పర్వత రాజబాబు, తాహసిల్దార్ రాజకుమారి, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యులు దడాల సతీష్, గడ్డం రాణి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, శంఖవరం మండల పార్టీ సమన్వయకర్త నరాల శ్రీనివాసరావు, గొంధికొత్తపల్లి షాడో సర్పంచ్ ఈగల రవికుమార్ తదితరులు ప్రసంగించారు. మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ, వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు, కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి, శంఖవరం పీఏసిఎస్. అధ్యక్షుడు పర్వత సత్యనారాయణ, పలువురు అధికార, అనధికార ప్రముఖులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు, ఔత్సాహిక ప్రజలు పాల్గొన్నారు.

అందుకే 110 స్థలాలకూ రిజిస్ట్రీ కాలేదు ...

మండలంలోని 23 గ్రామాల్లోని 3,995 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరైతే వీటిలో 3,885 కుటుంబాలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ 06.03.2024 నాటికి పూర్తైంది. మరో 110 కుటుంబాలకు రిజిస్ట్రేషన్లు పూర్తి కాలేదు. అందుకు వివిధ కారణాలు ఉన్నాయి. లబ్దిదారుల్లో 9 మంది అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. 13 మందికి స్థల సేకరణ జరగాల్సి ఉంది. 54 మంది తాత్కాలిక వలస వెళ్లారు. ఇద్దరు లబ్దిదారులు మరణించారు. 9 మంది ఇళ్ళ స్థలాలు తీసుకునేందుకు నిరాకరించారు. ఒకరు కుష్ఠు వ్యాధితోనూ, మరొకరు పక్షవాతంతోనూ బాధపడు తున్నారు. మరో 21 మందికి అంతర్జాలం, సర్వర్, సెల్ టవర్ల సిగ్నల్స్ మద్దతు సరిగా లేకపోవడం వంటి తాత్కాలిక సాంకేతిక సమస్యలు ఎదురు అయ్యాయి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల వెబ్సైట్ పనిచేయడం లేదు. ఈ 110 మంది ఇండ్ల స్థలాల లబ్దిదారులకు పట్టాలు మంజూరు, పంపిణీ అయినప్పటికీ కూడా ఈ ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి కాలేదు.

అక్రమ సంబంధం కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష 4000 జరినామా

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

అక్రమ సంబంధం కేసులో ఏ -1 పాము సుబ్రహ్మణ్యంఅనే ముద్దాయికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4000 రూపాయలు జరిమానా, మరియు ఏ -2 పి .మని, నాగమణిభర్త అబ్బాయ్ దొర కి ఒక నెల జైలు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా విధించిన కాకినాడ స్పెషల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్,ఎన్ . ఉషా లక్ష్మీ కుమారి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ఎస్ పి ఎస్ సతీష్ కుమార్, ఐపీఎస్ వారి నిరంతర పర్యవేక్షణలో సత్ఫలితాలను ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ ట్రయల్ కేసుల మానిటరింగ్ వ్యవస్థ.వివర్లోకి వెళితే ది 21.03-2021 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం, సిరిపల్లి గ్రామానికి చెందిన పిర్యాధి పాము సుధారాణి కి, కాకినాడ సర్పవరం గ్రామానికి చెందిన ఏ -1 అయిన పాము సుబ్రహ్మణ్యం తో 03.11.2007 వివాహం జరిగింది, ఆ సమయం లో 6 లక్షల రూపాయలు నగదు, మరియు బంగారంలను కట్నం గా ఇచ్చరు ఇరువురికి ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కూడా, ఆ తర్వాత కొంత కాలానికి భర్త వ్యసన పరుడై వేరే ఏ -2 అయిన పి నాగమణి అను ఆమె తో అక్రమ సంబంధం పెట్టుకుని నన్ను వదిలించుకోవాలని శారీరకంగా, మానసికంగా చిత్ర హింసలు పెడుతుంటే అయినవిల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వాళ్ళు కేస్ రిజిస్టర్ చేసినట్లు, ఆ తర్వాత తన భర్త నాగమణి అను ఆమె ని సీక్రెట్ గా పెళ్లి చేసుకుని గైగొలుపా డు సర్పవరం పరిధిలో రహస్యం గా కాపురం చేస్తున్నట్లు పిర్యాది కి తెలిసి అక్కడికి వెళ్లి చూడగా ఏ -1, మరియు ఏ -2 లు ఇరువురు అక్కడ ఉండగా పిర్యాధి తన భర్త ఏ 1 నీ నిలదియగ నీకు దిక్కున్న చోట చెప్పుకో, నా ఇష్టం వచ్చినట్టు, నచ్చిన వారితో ఉంటాను, ఎం చేస్తవో చేస్కో అని ఇద్దరు కలిసి పిర్యాదిని ఇంట్లో నుండి బయటకి గెంటి వేసిన సంఘటనపై కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్ లో లిక్రైం నంబర్ 104/2021 యూ /ఎస్ 494 ,354, 323 ఆర్ / డబ్ల్యూ 34 ఐ పి సి కేసుగా ఎస్ ఐ ఎస్ . శంకర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ముద్దాయిలను

అరెస్టు చేయగా కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్.ఉషా లక్ష్మీ కుమారి సాక్షులందరినీ విచారించి నిందితుడి పై నేరం రుజువైనందున నిందితుడు పాము సుబ్రహ్మణ్యం అనే ముద్దాయికి మూడు సంవత్సరాల, జైలు శిక్ష మరియు నాలుగు వేల రూపాయలు జరిమానా.... పి . నాగమణి కి ఒక నెల జైలు శిక్ష మరియు ఒక వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ ఈరోజు తీర్పునిచ్చారు. ఈ ప్రాసిక్యూషన్ తరపున కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జి . విజయ (ఏ పి పి) బలం గా తన వాదనలు వినిపించడం జరిగింది. సర్పవరం పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ పిసి -586 ఎస్ . వెంకట సురేష్ ప్రాసిక్యూషన్ వారికి సహకరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చూసిన సర్పవరం పోలీసు స్టేషన్ ఇనస్పెక్టర్ లివై ఆర్ కె శ్రీనివాస్ ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ విఘ్నేశ్వర మోడ్రన్ రైస్ మిల్‌లో విజిలెన్స్ తనిఖీలు

మూడు జిల్లాలలో పిడిఎస్ చౌక బియ్యం అక్రమ రవాణా పై నిరంతర నిఘా కొనసాగుతుంది

ఎవరైనా పిడిఎస్ బియ్యం కొనడం అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపైన ఇల్లు యజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

రాజమహేంద్రవరం రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కేఎస్ ఎస్ వి సుబ్బారెడ్డి

మండపేట విశ్వం వాయిస్ న్యూస్

పిడిఎస్ బియ్యం దారి మళ్లింపుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట మండలంలోని తాపేశ్వరం గ్రామమునందలి శ్రీ విఘ్నేశ్వర మోడ్రన్ రైస్ మిల్ ను విజిలెన్స్ అధికారులు మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో తనిఖీ చేయగా, సదరు మిల్లు నందు మండపేట మండలములోని వెలగతోడుకు గ్రామమునకు చెందిన ఏరుబండి సురేష్, తండ్రి : పుల్లయ్య అను వారు టీవీఎస్ ఎక్సెల్ మోటారుసైకిల్ వాహనం నెం. ఎం పి 5 బివై 8433 పిడిఎస్ పై బియ్యాన్ని 03 బస్తాలలో (120 కేజీ లు) రైస్ మిల్లులో విక్రయించడానికి తీసుకొనివచ్చి రైస్ మిల్లులో అన్‌లోడ్ చేస్తున్నప్పుడు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతను వెలగతోడు గ్రామంలోని కార్డుదారుల నుండి పిడిఎస్ బియ్యాన్ని కిలోకు 16/-కి కొనుగోలు చేసానని మరియు దానిని కిలోకి రూ. 20/- రైస్ మిల్లర్‌కు విక్రయించినట్లు పేర్కొన్నాడు. రైస్ మిల్లు యజమాని అయ్యిన అనపర్తి మండలములోని రామవరం గ్రామమునకు చెందిన కర్రి దత్తాత్రేయ గురుకృష్ణారెడ్డి తండ్రి : సత్యనారాయణ రెడ్డి వారు సదరు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. సదరు రైస్ మిల్లు ఎ రిజిస్టర్ సంబంధించి సీఎంఆర్ స్టాక్‌లలో ఎటువంటి వ్యత్యాసములు లేవు, బి-రిజిస్టర్ స్టాక్ రైస్ మిల్లర్ స్వంతం/కొనుగోలు చేసిన స్టాక్‌లలో వ్యత్యాసములు వున్నందున మరియు రికార్డులు సరిగా నిర్వహించనందున సుమారు రూ. 35,15,687/- విలువ గల బియ్యం 267.87 క్వింటాళ్ళు, విరిగిన బియ్యం 15 క్వింటాళ్ళు, ఊక 50 క్వింటాళ్ళు, వరి 724.40 క్వింటాళ్ళు, రంగు

మారిన బియ్యం 123.30 క్వింటాళ్ళు మరియు వాహనమును సివిల్ సప్లయ్స్ అధికారులు, మండపేట వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు మోటారు సైక్లిస్ట్, మిల్లు యజమాని మరియు సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకట రాజు, విజయ కుమార్, జగన్నాధ రెడ్డి మరియు సి.ఎస్.డి.టి అలీషా పాల్గొన్నారు.

నడకుదురులో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

కరప :విశ్వం వాయిస్ న్యూస్

నడకుదురు గ్రామ కమిటీ అధ్వర్యంలోజనసేన -టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ చేతుల మీదుగా జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం.జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ముఖ్య నాయకులు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంతం నానాజీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జనసేన - టీడీపి పార్టీ అఖండ మెజారిటీతో విజయ ఢంకా మోగిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. జనం కోసం పవన్ - పవన్ కోసం మనం పాదయాత్ర ద్వారా ప్రతి గడపకు వెళ్లి తెలుసుకున్న సమస్యలను ఉమ్మడి ప్రభుత్వంలో పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కలయిక లో జనసేన టీడీపీ ఉమ్మడి నాయకులలో చిన్న చిన్న పొరపచ్చలు వచ్చినా మనమంతా, అన్నదమ్ములు వలె ముందుకు పోవాలని నానాజీ కార్యకర్తలకు చూసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చప్పిడి వెంకటేశ్వర రావు, దేవు వెంకన్న, జయేంద్ర బాబు, పోతల గోవింద్, యాసలపు విష్ణు, సింగంపల్లి వెంకట రామకృష్ణ జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జన సైనికులు మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి అమ్మవారి జన్మదిన వార్షికోత్సవ సందర్భంగా భారీ అన్న సమారాధన

విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం శ్రీదేవి మార్కెట్ లో కొలువై ఉన్న శ్రీదేవి అమ్మవారి జన్మదిన మహోత్సవ సందర్భంగా మార్చి 1 నుండి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతిపూజ, పుణ్యహవాచనం, మహాసంకల్పం, పరిషత్, పంచగవ్యప్రాసన, ఋత్విక్ వరుణ దీక్షాధారణ, గోపూజ మండపారాధనలు, అగ్ని ప్రతిష్టాపన, అఖండ దీపారాధన, సుందరకాండ పారాయణం, చండీపారాయణములు, సూర్య నమస్కారములు, అమ్మవారికి పంచామృత నవరస దివ్యభిషేకములు, రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, మూలమంత్ర జపములు,జరిగిన అనంతరం ప్రసాద వితరణ జరిగినది మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాల వరకు లక్ష్మీ గణపతి హోమం, దశ మహా విద్యా హోమం, మహాలక్ష్మి వివిధ దేవతా మూలమంత్ర హోమము, నవగ్రహ హోమము, రుద్ర హోమము చండీ హోమము, లక్ష కుంకుమార్చన జరిగినది రాత్రి 7 గంటల 30 నిమిషాల నుండి పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పం జరిగినది ప్రతిరోజు ఉదయం 10 గంటలనుండి 11 గంటల 45 నిమిషాల వరకు లోక కళ్యాణార్థం మహా మృత్యుంజయ హోమం ధన్వంతరీ హోమం,జరిగినవి అనంతరం ప్రసాద వితరణ జరిగింది, ఈ పూజా కార్యక్రమములు అన్నీ ప్రముఖ స్మార్త పండితులు, స్మార్త విద్యా విశారద, పురోహిత సార్వభౌమ బ్రహ్మశ్రీ భళ్ళమూడి దివాకర శాస్త్రి గారి ఆధ్వర్యంలో 11 మంది స్మార్త పండితులచే ఈ కార్యక్రమములు నిర్వహించడం జరిగినది ఆరవ రోజున అనగా బుధవారం ఉదయం 11 గంటల నుండి భారీ అన్న సమారాధన జరిపించుట జరిగినది ఈ అన్న సమారాధన కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్త మహాశయులు అందరూ పాల్గొని ఈ అన్న సమారాధనను జయప్రదం చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించిన కమిటీ అధ్యక్షుడు గంగాబత్తుల రాంబాబుని కమిటీ సభ్యులను భక్తులందరూ వారి యొక్క సేవలను కొనియాడారు

కాకినాడ రూరల్ నుండి స్వతంత్రుడిగా పోటీ

రూరల్ ఎమ్మెల్యే ఓడిపోతాడంటున్నారు : డాక్టర్ అన్నవరం

కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని రమ్య ఆసుపత్రి అధినేత డాక్టర్ పితాని అన్నవరం చెప్పారు. ప్రస్తుతం కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న కురసాల కన్నబాబుకు టికెట్ కేటాయిస్తే ఓడిపోతాడంటూ తన వద్ద కార్యకర్తలు చెప్తున్నారని వెల్లడించారు. బుధవారం గాంధీ నగర్లో ఉన్న తన రమ్య ఆసుపత్రిలో విలేకరులతో డాక్టర్ అన్నవరం సమావేశాన్ని నిర్వహించారు. తాను కాకినాడ రూరల్లో తన పితాని అన్నవరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందుతున్నన్నారు. తాను జగన్ అభిమానినని అందువల్ల జగన్ అప్పగించిన బాధ్యతలను ఇబ్బంది పడకుండా నిర్వహించినట్లు చెప్పారు. అందులో భాగంగా గతంలో మండపేటలో జగన్ తనను పనిచేయమన్నారని ఆ తర్వాత కాకినాడ రూరల్కు వెళ్ళమని తనను జగన్ సూచించినట్లు పేర్కొన్నారు. ఇలా గడచిన ఐదేళ్ల కాలం నుంచి కాకినాడ రూరల్ అసెంబ్లీ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి చూసానని వాటిని అధిగమించి సుపరిపాలన అందించాలని అభిప్రాయం తన మనసులో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని తన మిత్రులు, కాకినాడ రూరల్ నియోజవర్గ ప్రజలు, వైసీపీ కార్యకర్తలు కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి మీరే పోటీ చేయాలంటూ తనపై ఒత్తిడి చేస్తున్నారని అన్నవరం చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కన్నబాబుపై ప్రజల్లో చాలా వ్యతిరేకత ఉందని అతను ఓడిపోతాడ

బాబు భవిష్యత్తు గ్యారెంటీతో టిడిపి నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

రాజవొమ్మంగి మండలం రాజీవమ్మంగి గ్రామం గాందిబొమ్మ సెంటర్ దగ్గరలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం సీనియర్ నాయకులు అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి నీ గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంఛార్జి ముప్పన కేశవ్ మాట్లాడుతూ బాబు స్యురిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో 11 మండలాలలో రాజవొమ్మంగి మొదటి స్థానంలో రావడానికి కృషి చేసిన ప్రతి యూనిట్ మరియు బూత్ ఇన్చార్జి లకు కృతజతలు తెలియజేసి శంఖారావం కార్యక్రమం సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి బూత్ ఇంచార్జి గడప గడపకు తిరిగి వివరించి రిజిస్టర్ చేయాలని అన్నారు.గణ జాల తాతారావు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీనీ గెలిపించాలన్నారు.తరువాత ఇంటి ఇంటికి తిరిగి శంఖారావం సూపర్ సిక్స్ క్యాలెండర్ ఇచ్చి పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మఠం భాస్కర్,మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి,ఎంపీటీసీ నల్లారి సత్తిబాబు, ప్రశాంత్, షేక్ బాజీ,యూనిట్ ఇంఛార్జిలు మాతిరెడ్డి సోమినాయుడు, ఊరా వీరభద్రరావు,బూత్ ఇన్చార్జిలు ఎమ్, శ్రీనివాస్,జీరెడ్డి రమణ,నమ్మి అప్పారావు, అడిగర్ల అప్పలనాయుడు,పడగడుగుల తేజ,గంటిమల్ల శ్రీను,పెద్దాడ నూకరాజు,నీలాద్రి అబ్బులు, చెవల కుమార్ బాబు, నాయకులు పెద్దిరెడ్ల సత్తిబాబు, నక్క రాజు, వరద సత్తిబాబు, సుంకర గణపతి, గొల్లపల్లి అంజి, సాంబ, జనసేన నాయకులు పల్లా అప్పారావు, కొచ్చ

గ్లోబల్ లెవెల్ కాంపిటీషన్ లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం

విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్

స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు స్కూల్ విద్యార్థులు స్మార్ట్ జీనియస్ అబాకస్ మరియు వేదిక్ మాథ్స్ ల లో నిర్వహించిన గ్లోబల్ లెవెల్ కాంపిటీషన్ నందు పాల్గొని వివిధ స్థాయిలలో మొత్తం 25 మంది విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్ .శేషారెడ్డి , డైరెక్టర్ ఎన్ .శృతి రెడ్డి , కాలేజీ ప్రిన్సిపాల్ చలపతి రావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

తిరుమాలిలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత

ఏలేశ్వరం. మార్చి0 6 విశ్వం వాయిస్ న్యూస్...

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,గ్రామ సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు.గ్రామానికి విచ్చేసిన తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే పర్వతని సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్,యువ నాయకుడు సూతి ప్రసన్న ఆధ్వర్యంలో గ్రామ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు.అలాగే మండల నాయకుడు బదిరెడ్డి గోవిందుని కూడా స్థానిక నాయకులు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బదిరెడ్డి గోవింద్,లోగీసు శేఖర్,సిరిపురపు రాజేష్,ఎంపీటీసీలు పసల సూరిబాబు,అలమండ నాగు ఏసుబాబు,సర్పంచులు బుద్ధ సూర్యప్రకాష్,కూనపురెడ్డి సుబ్బారావు,పీతల నూకరాజు,ఎం. రమేష్ రాజు,నాయకులు బద్ది కృష్ణ,ఎర్రా బుల్లివీర్రాజు,ఎరికిరెడ్డి ధర్మరాజు,వార్డు మెంబర్లు దవులూరి భూలక్ష్మి,మాగాపు శ్రీను,కోలా చంటిబాబు,సోషల్ మీడియా సభ్యులు సూతి ప్రసన్న,ఉమ్మితి వెంకటరమణ,కానూరి దుర్గాప్రసాద్,సచివాలయ సిబ్బంది,పలువురు నాయకులు,గ్రామ ప్రజలు,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

రెండువేల లీటర్ల బెల్లపుఊట, నాటుసారా బట్టి ధ్వంసం- ఎస్సై డి ఆనంద్ కుమార్

- 200 లీటర్ల నాటుసారా స్వాధీనం- కేసు నమోదు

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని బుల్లెద్దుపాలెం గ్రామ శివారులో నాటుసారా బట్టి నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి సారాబట్టి ధ్వంసం చేసామని కోరుకొండ ఎస్సై డి ఆనంద్ కుమార్ తెలిపారు. బుధవారం ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి బుల్లెద్దుపాలెం గ్రామ శివారులో కర్రి సాయి, వెంకన్న నాటుసారా బట్టి నిర్వహిస్తు న్నారని సంఘటన స్థలానికి వెళ్ళగానే వారు ఇరువురు పరారయ్యారన్నారు. సుమారు రెండువేల లీటర్ల బెల్లపుఊట, నాటుసారా బట్టిని ధ్వంసం చేసామన్నారు. 200 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్నట్లు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లి సూర్య ప్రకాష్ కు కాపు నాయకులు సంపూర్ణ మద్దతు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్

పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ కి మద్దతుగా రామచంద్రపురం పట్టణంలో తొగరు మూర్తి ఆధ్వర్యంలో కాపు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలోని మూడు మండలాలుమరియు పట్టణ నుంచి కాపు నాయకులు విచ్చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సూర్య ప్రకాష్ కు తమ మద్దతు తెలిపారు. సమావేశంలో తొగర మూర్తి మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేద కాపు కుటుంబాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర జనాభాలో ఎక్కువ శాతం కలిగి ఉన్న కాపులకు కాపు నేస్తం,ఇళ్ల స్థలాలు,అమ్మ ఒడి రైతు భరోసా,ఫీజు రీయింబర్స్ మెంట్,వైయస్సార్ వాహన మిత్ర,వైయస్సార్ ఆరోగ్యశ్రీ, గోరుముద్ద,జగనన్న వసతి దీవెన,డ్వాక్రా రుణమాఫీ లు వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కాపులకు ఎక్కువ మొత్తంగా ఆర్థిక లబ్ది చేకూరిందని ఇన్ని రకాలుగా పేద కాపులను ఆదుకుంటున్న వైఎస్ జగనన్నకు కృతజ్ఞతగా రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయులు సూర్య ప్రకాష్ కి తమ సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలిపుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తొగరు మూర్తి

తెలిపారు.ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలలో కాపులకు రాజకీయంగా అనేక పదవులను ఇచ్చారని అందుకు నేనే ఉదాహరణ అని తెలుపుతూ బడుగు బలహీన వర్గాల వారిని ఏవిధంగా సంక్షేమ పథకాలు ద్వారా ఆదుకుంటున్నారో అదేవిధంగా అగ్రవర్ణాలలోని పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని కావున కాపు సోదర సోదరీమణులంతా పిల్లి సూర్య ప్రకాష్ మద్దతు ఇవ్వాలని సభా పూర్వకంగా కోరారు.ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు పెంటపాటి శ్రీనివాస్ పోతంశెట్టి గోపాలకృష్ణ,ఉండి సత్తిబాబు,తొగరు సుబ్బారావు,భూదేటి శ్రీనివాస్,తదితరులు మాట్లాడుతూ పిల్లి సూర్య ప్రకాష్ కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈసమా వేశంలో కాజులూరు మండలం ఉప్పిమిల్లి గ్రామం నుంచి వర్రే రాము,కాజులూరు సలాది నానాజీ,యాళ్ల సత్తిబాబు, కోలంక నుంచి బొండా గంగరాజు, తిప్పరాజు పాలెం నుంచి యాళ్ల శ్రీనివాస్,అయిత పూడి నుంచి పెమ్మిరెడ్డి వెంకటరమణ,అంద్రంగి గ్రామం మట్టా ఆది బాబు, కేసనబాబు,గంగవరం మండలం సుందరపల్లి గ్రామం అడపా పెద్దకాపు,ఊడిముడి యర్రంశెట్టి సత్యనారాయణ,సాదే వెంగళరావు, వీరభద్రరావు,కోటిపల్లి గ్రామం నుంచి అడప కృష్ణమూర్తి,సచివాడ సలాది కాశీ,సలాది సూర్యనారాయణ, గంగవరం నుంచి తాదాల సోమశేఖర్ రాజు, రామచంద్రపురం మండలం వెల్ల గ్రామం నుంచి పెద్దిరెడ్డి రాంబాబు,తోట వీరభద్రరావు వట్టికుటి ఏసుబాబు,అన్యం బేబీలు,సంగిశెట్టి మణికంఠ,అన్నాయి పేట నుంచి రావూరి రాజా, ద్రాక్షారామంతోట శ్రీను, ఉర్రుమిల్లి అయ్యల రాంబాబు,ఏరుపల్లి చవాకుల శంకరరావు, తొగరు వారి సావరం తొగరు గోపి,ఏడిద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇండ్ల కాలనీల్లో అసౌకర్యాలు నిజమే... !

ఇంకా అసౌకర్యాలు నెలకొన్నాయి
ఇంకా ఇళ్ళు నిర్మించకపోడమే కారణం
సౌకర్యాలు మెరుగు పరుస్తాం
శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో నవరత్నాలు - పేదలు అందరికీ ఇళ్ళ స్థలాలు - జగనన్న ఇండ్ల కాలనీలోని పథకాల కింద లబ్ధిదారులకు భూములను కొని స్థలాలను పంచిన భూ భాగాల్లో కొన్ని పొరపాట్లు జరిగిన, ఇంకా అసౌకర్యాలు నెలకొని ఉన్న మాట వాస్తవమేనని మండలాధీశుడు పర్వత రాజబాబు సభాముఖంగా నిజాయితీగా అంగీకరించారు. మండలంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యిన 3,885 కుటుంబాలకు దస్త్రాల పంపిణీని శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 10.30 గంటలకు చేపట్టారు. పంపిణీ ప్రక్రియకు ముదు యధావిధిగా నాయకులు మాట్లాడుతూ... కాలనీల్లో ఇండ్లను త్వరగా నిర్మించు కోవాలని సందేశమిచ్చారు. ఇంతలో సభలో లబ్దిదార మహిళల్లో కలకలం మొదలైంది. కాలనీల్లో ఏ సౌకర్యాలూ లేవు. కొందరికి పట్టాలే ఇవ్వలేదు. ఇంకొందరికి స్థలాలను చూపించలేదు. మరి ఎలా ఇళ్ళు కట్టుకోవాలో అడగడగండి అంటూ మహిళల్లో గుసగుసలు, నసుగుడు, నాన్చుడు ఎక్కువయ్యాయి. ఇంతలో మండపం లబ్దిదారుల నుంచి ఓ మహిళ లేచి నిలబడి .... ఇళ్ళు కట్టక పోవడానికి అసలు గుట్టును బట్ట బయలు చేసేసింది. ఎలా కట్టుకోమంటారు. ఇళ్ళ స్థలాల్ని ఊరవతల కిలోమీటర్ల దూరంలో ఇచ్చారు. అక్కడ రోడ్లు, విద్యుత్, నీరు వంటి ప్రభుత్వం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఏ సౌకర్యాలను కూడా అక్కడ కల్పించలేదు. ఇక ఇళ్ళు ఎలా కట్టుకోమూ...? అదే ఊరిలో ఐతే పక్కింటోళ్ళ నీళ్ళో, విద్యుత్తో వాడు కుందుము. మరి

జగనన్న కాలనీల్లో అలా కుదరదే అంటూ ఆ మహిళ సమస్యలను అన్నింటినీ ఏకరువు పెట్టింది. దీనికి ఓ ప్రజాప్రతినిధిగా, ప్రజలకు జవాబుదారీగా భావిస్తూ బాధ్యతాయుతంగా రాజబాబు పరిపక్వమైన తగు సమాధానం చెప్పి అసంతృప్త లబ్ధిదారులను శాంతింప చేసారు. నిజమే మీరు చెప్పిన సమస్యలు అన్నీ అక్కడ ఉన్నాయి. మీరు చెప్పింది కూడా సబబుగానే ఉందంటూ రాజబాబు అంగీకరించారు. అయితే వచ్చిన చిక్కల్లా ఒక్కటే.... జగనన్న ఇండ్ల కాలనీ స్థలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ బోరుబావుల విద్యుత్ మోటార్లను దొంగిలించుకు పోతున్నారు. ఇంతకు ముందు వజ్రకూటం, కొంతంగి, నెల్లిపూడిలో మోటర్లను దొంగిలించుకు పోయారని రాజబాబు బదులిచ్చారు. (మండపం కాలనీలో విద్యుత్ బోరు బావిని ఏర్పాటు చేసేందుకు ముందుగా అక్కడ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖ తెచ్చి పెట్టిన ట్రాన్స్ఫార్మర్ లోపలి రాగి తీగల భాగాల కోర్ ను ఎవరో ఇటీవలె దొంగిలించుకు పోయారు.) లబ్దిదారులు ఒకరో ఇద్దరి ఇళ్ళ నిర్మాణం కోసం బావులు వేస్తే వారు అక్కడ నివాసం ఉండక అవి చోరీకీ గురవుతూ ఉన్నాయి. అలా కాకుండా కనీసం పది మంది లబ్ధిదారులైనా మూకుమ్మడిగా ఇళ్ళ నిర్మాణానికి పూనుకుంటే మీకు ప్రభుత్వం కల్పిస్తామన్న అన్ని సౌకర్యాల ఏర్పాటుకూ ఓ ఎంపీపీగా తాను పూర్తి బాధ్యత వహిస్తానని శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు సభాముఖంగా హామీనిచ్చి లబ్దిదారులను శాంతింప చేసారు. "తినగ తినగ వేము తియ్యన" అన్న సామెతలా ప్రజాప్రతినిధులు తన ప్రజల ముందు జవాబుదారీగా నిజాయితీగా ఒదిగే కొద్దీ వారిలో నిబిడీకృతమై దాగి వున్న వారి ఔన్నత్యం రోజురోజుకూ ద్విగుణీకృతం అవుతుంది. అది ఆ ప్రజల ముందు అప్పుడప్పుడైనా ప్రస్ఫుటం ఔతుంది. అది ప్రజా ప్రయోజనం దిశగా అడుగులు కూడా వేయవచ్చు అంటే అతిశయోక్తి కాదు. ఎదగాలనుకునే నేతలకు ఉండాల్సిన తొలి అత్యుత్తమ లక్షణం తన ప్రజల ముందు ఒదిగి ఉండటమే. యధా రాజా తథా ప్రజా.

యెంట్రుకోన గ్రామంలో జగనన్న పాలవెల్లువ

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామం లో రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం జగనన్న పాలవెల్లువ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ కి యెంట్రుకోన ఆర్.బి.కె నందు పాలకేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు . అలాగే పాల మహిళ సంఘాలు మహిళ డైరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రమోటర్, చీఫ్ ప్రమోటర్ మరియు సెక్రటరీగారు, పాలకవర్గ సభ్యులు పాల్గొని ఈ కేంద్రానికి పాలు పోయాలని ఈ పాలను అమూల్ వారు విక్రయించి రైతులకు రేటును ఫ్యాట్, ఎస్ ఎన్ ఎఫ్ ఆధారం ద్వారా జమ చేస్తారని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో పశువైధ్యాధికారి నారాయణ మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలు, పశువులకు పశు సంవర్ధకశాఖ అమలుచేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని ముఖ్యంగా పశు భీమా అన్ని పశువులకు చేయించాలని తెలిపారు . డిఆర్డిఏ ఏపీఎం మాట్లాడుతూ పశువులకు ఉన్నతి, శ్రీనిధి ద్వారా పశువులకు కొనుగోలు కు రుణాలు ఇస్తారని తెల్పియున్నారు. ఈ కార్యక్రమం లో

కోపరేటివ్ శివన్నారాయణ, కార్యదర్శి ఏ . శ్రీరామచంద్ర మూర్తి , సిబ్బంది పెద్దిరాజు వేమలరావు పాల్గొన్నారు.

డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గిరిధర్

కాకినాడ జిల్లా విశ్వం వాయిస్ న్యూస్ డిస్ట్రిక్ట్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికయింది.కాకినాడ జిల్లా అసోసియేషన్ జరిగిన ఎన్నికలలో గుండు గిరిధర్ అధ్యక్షుడిగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.స్థానిక దంటు కళాక్షేత్రంలో జరిగిన ఈఎన్నికలలో కాకినాడ జిల్లాలోని 18 మండలాల నుండి సుమారు 500 మంది సభ్యులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.కార్యదర్శిగా మొగలపల్లి గుప్తా,కోశాధికారిగా శ్రీనివాసరావు అధ్యక్షులుగా కొమిశెట్టి కుమార్తో పాటు కార్యవర్గం ఎన్నికయింది.ఎలక్షన్ ఆఫీసర్గా పిరాట్ల రామకృష్ణ ఎన్నికల పరిశీలకులుగా విజయనగరం జిల్లా హానరబుల్ జనరల్ సెక్రటరీ అప్పల నరసయ్య, శ్రీకాకుళం జిల్లా హానరబుల్ జనరల్ సెక్రటరీ వి మణిరాజు,శ్రీకాకుళం జిల్లా కోశాధికారి కే మురళీకృష్ణ, ముఖ్య అతిథులుగా సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ కే కరుణ కుమార్ గుప్తా,సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ కోశాధికారి సాదు ప్రసాద్, సీమాంధ్ర డీలర్స్ అసోసియేషన్ ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ టి కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.కాకినాడ జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన గుండు గిరిధర్ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహణకు శ్రీకారం చుడతానన్నారు.వ్యాపార రీత్యా ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు

పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.డ్రగ్ ట్రేడర్స్ సంక్షేమానికి అధిక ప్రాథమిక ఇస్తామని ఈ రంగంలోని నుండి సూచనలు సలహాలు తీసుకుని అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.త్వరలో కార్యవర్గాన్ని సమావేశపరిచి అసోసియేషన్ అభివృద్ధికి అవసరమైన సూచనలను తీసుకుంటామన్నారు.ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా నిర్వహణకు సహకరించిన అందరికీ అధ్యక్షుడు గిరిధర్ ధన్యవాదాలు తెలిపారు.

వై.ఎస్.ఆర్. అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ భవన ప్రారంభోత్సవ ఆహ్వానం

విశ్వం వాయిస్ న్యూస్

అమలాపురం టౌన్

రేపు అనగా 07-03-2024 గురువారం ఉదయం 8.30 గంటలకు 27వ వార్డు ఇ. డబ్ల్యూ.ఎస్ కాలని నందు 105.16 లక్షల రూపాయలతో నిర్మించిన డా వై.యస్.ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ భవనాన్ని గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ ప్రారంభిస్తారు. ఉదయం 9.00 గంటలకు మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం లో పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 3.00 గంటలకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 4 వ విడత వై.యస్.ఆర్ చేయూత కార్యక్రమం గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ అధ్యక్షతన జరుగును. కావున ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,సచివాలయ కన్వీనర్లు,వార్డు ఇంఛార్జి లు,పట్టణ కార్యవర్గ సభ్యులు'నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనవాల్సిందిగా సంసాని వెంకట చంద్రశేఖర్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తా

నా సేవలను పార్టీలు గుర్తించకపోయినా ఇండిపెండెంట్గా పోటీ చేస్తా

కాట్రేనికోన విశ్వం వాయిస్ న్యూస్

ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీటిక్కెట్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని,ఒకవేళ టిక్కెట్ దక్కకపోతే ఇండిపెండెంట్గా పోటీ చేస్తానని నవభారత గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి . బుధవారం కాట్రేనికోన మండలం రాజానగరం లో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో పలు గ్రామాలు మండల ప్రాంతాల్లో సరైన రోడ్ల సౌకర్యం ఇప్పటికీ ఏర్పాటు కాలేదని సరైన విద్య,వైద్య సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని ఆమె ఆరోపించారు. తన తండ్రి సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉండేవారిని అయితే ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆయన ఆశయాలు నెరవేర్చడం కోసం ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె చెప్పారు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం ఇతర సమాజ హిత కార్యక్రమాల ద్వారా సేవ చేయడానికి ముందుకు వచ్చానని ఆమె వివరించారు. రాజకీయాలలో స్థానం కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే తాను రాజకీయ ప్రవేశం చేయడం జరిగిందన్నారు ఈ విషయంలో తన కుటుంబం ఎంతగానో ప్రోత్సహించిందని పేర్కొన్నారు అదేవిధంగా ముమ్మిడివరం నియోజకవర్గంలో ఉండే ఓటర్లు కూడా ఆలోచన చేసి రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఓటర్ల కు సేవ చేస్తానని ఆమె వివరించారు.

ముమ్మిడివరంలో టీడీపీ గెలుపు పక్కా

- ఎన్నికల ప్రచారంలో అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి
- మరింత సమన్వయంతో పని చేయాలని విస్తృత సమావేశంలో టీడీపీ-జనసేన శ్రేణులకు సూచనలు

విశ్వం వాయిస్ న్యూస్ ముమ్మిడివరం

తెలుగు దేశం పార్టీకి అడుగడుగునా కనిపిస్తున్న ఆదరణ, ప్రభుత్వ వ్యతిరేకతకు రానున్న ఎన్నికల్లో దాట్ల బుచ్చి బాబు అఖండ విజయా నికి సంకేతాలని టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి జోష్యం చెప్పారు. ఇదే సరైన సమయమని, కార్యకర్తలు మరింత పకడ్బందీగా ప్రచారం చేయాలని సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీలో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. పార్టీ మేనిఫెస్టోపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ దుర్మార్గాలు, అక్రమాలను ప్రజా క్షేత్రంలోనే ఎండగట్టాలని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ముమ్మిడివరంలో తెలుగుదేశం విజయ పతాకం ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, సీనియర్ నాయకులు తెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో గంజాయి కలకలం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం మండలం పురుషోత్తపట్నం పడవల రేవు వద్ద గుర్తుతెలియని వ్యక్తి అనుమానంగా సంచరిస్తుండగా ఎస్ఐ తన సిబ్బందితో కలసి విధులు నిర్వర్తించు క్రమంలో ఆ వ్యక్తిని ఆపి అతనిని తనిఖీ చేయగా అతని వద్ద గల బ్యాగ్ నందు 8 కేజీల గంజాయి లభ్యమైంది. అంతట అతనిని ప్రశ్నించగా తమిళనాడు కుచెందిన వ్యక్తని ఆతని పేరు ముత్తు అని చెప్పగా అతని వద్ద గల గంజాయిని స్వాధీన పరచుకుని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలోని సమసాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలు కవాత్

ఎన్నికలు స్వేచ్ఛగా సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలు జిల్లా పోలీసులు సమన్వయంగా పనిచేయాలి

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలి.

- జిల్లా ఎస్పీ. ఎస్ శ్రీధర్

అమలాపురం విశ్వం వాయిస్ ఎస్పీ కార్యాలయం న్యూస్

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర పోలీసు బలగాలు చేరుకున్నాయి. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరియు ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కేంద్ర పోలీసు దళాలు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ యస్. శ్రీ ధర్ ఆదేశాల మేరకు బుధవారం నాడు : జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో అమలాపురం సబ్ డివిజన్ అమలాపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలలోని జనుపల్లి గ్రామం, నల్లమిల్లి గ్రామం, ఎ.వేమవరం గ్రామం మరియు ఎ.వేమవరప్పాడు గ్రామంనందు, కొత్తపేట సబ్ డివిజన్ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలలో పలివెల గ్రామం నందు, రామచంద్రాపురం సబ్ డివిజన్ మండపేట రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలలోని ఏడిద గ్రామం మరియు అత్తమూరు గ్రామాలలో స్థానిక పోలీసులు మరియు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించినారు.

బీసీ లను అన్నిరకాలుగా ఆదుకునేది టిడిపి, జనసేన ప్రభుత్వమే బండారు సత్యానందరావు

కొత్తపేట మార్చి 5. విశ్వం వాయిస్ న్యూస్

టిడిపి బీసీ డిక్లరేషన్ ఆ వర్గాల అభివృద్ధికి సోపానాలు 50 సవత్సరాలకే 4 వేల పెన్షన్ తో ఆర్థిక చేయూత ప్రత్యేక రక్షణ చట్టంతో బీసీలకు వెన్ను దన్ను స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 34 శాతానికి పునరుద్ధరిస్తాం బీసీ లను అన్నిరకాలుగా ఆదుకునేది టిడిపి, జనసేన ప్రభుత్వమే బండారు సత్యానందరావు అన్నారు మంగళగిరిలో నిన్న జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఆ వర్గాల అభివృద్ధికి సోపానాలని కొత్తపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుండి బీసీలకు వెన్నుదన్నుగా నిలిచించి తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. జగన్ రెడ్డి ఈ అయిదేళ్ల పాలనలో బీసీ లను మోసం చేసిందని అలాగే కాకుండా 300 మందిని క్రూరంగా హత్యకు గురయ్యే విధంగా పాలన సాగించిందని తెలిపారు. బీసీలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు 50 సంవత్సరాలకే 4 వేల పెన్షన్ ఇచ్చేవిధంగా డిక్లరేషన్ లో ప్రకటించామని అన్నారు.జగన్ ప్రభుత్వం వచ్చాకా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందని,తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం వచ్చాకా మరలా 34 శాతానికి పునరుద్ధరిస్తాం అని అన్నారు. బీసీలకు అన్నివిధాలుగా ఆదుకునేది తెలుగుదేశం జనసేన పార్టీలే అని సత్యానందరావు అన్నారు. ఈకార్యక్రమంలో కాసా సాగర్, కముజు వెంకటేశ్వరరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, రెడ్డి తాతాజీ, కముజు గంగాధరరావు, అత్తిలి వెంకటేశ్వరరావు, నారాయణ,ఇళ్ల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం

కొత్తపేట మార్చి 5. విశ్వం వాయిస్ న్యూస్

ఇళ్ల స్థలాల పట్టాలు పేరుతో ఒకసారి, పంపిణీ పేరుతో మరొకసారి,రిజిస్ట్రేషన్ ఒకసారి, తాజాగా డాక్యుమెంట్లు పేరిట మరొకసారి మహిళలును తిప్పుకోవడం సమంజసమా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఆశగా చూపి వైసీపీ నాయకులు మరియు

అధికారులు చుట్టూ పలుమార్లు తిప్పుకుంటూ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నివాసయోగ్యం కానీ స్థలాలు ఇచ్చి గొప్పలు బారెడుగా చెప్పుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో రిజిస్ట్రేషన్ పేరుతో ఒకసారి డాక్యుమెంట్లు ఇస్తామని మరొకసారి మహిళలను రప్పిస్తున్నారు. దీనిని వేదికగా చేసుకుని పార్టీ ప్రచారం చేసుకుంటున్నారు. వైసిపి పార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తే ఇంత మంది మహిళలను ఒకచోటకి రాని పరిస్థితి. కనుకనే ఇళ్ల స్థలాలు పేరిట, ఆసరా పేరుతో డ్వాక్రా సంఘాలను వాలంటరీ ద్వారా రప్పిస్తున్నారు. ఒక సభలో ఎనిమిది లక్షల రూపాయలు విలువ చేసే ఇళ్ల స్థలాలు ఇచ్చామని స్థానిక ప్రజా ప్రతినిధి, వైయస్సార్ ప్రభుత్వం గొప్పలు చెబుతూ ప్రచార ఆర్భాటా ప్రసంగాలు ఇస్తున్నారు.నివాసయోగ్యం గాని స్థలాలు మాకొద్దు ఆ స్థలాలు మీరే తీసుకుని రెండు లక్షలు రూపాయలు ఇవ్వండి చాలు మహిళలు చెపుతున్నారు.ఇంటి పని, వంట పని , పిల్లలను చక్కదిద్దే పని పలు కుటుంబ బాధ్యతలు కలిగిన మహిళలను పార్టీ ప్రచారం కోసం పలుమార్లు రప్పించి ఇబ్బందులు గురి చేయటం మంచి పద్ధతి కాదు.ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. నిత్యవసర సరుకుల ధరలతో, కరెంటు చార్జీలు ధరలు ప్రజలపై పలు విధాలుగా భారం పడడంతో వైసిపి ప్రభుత్వం పై విసిగిపోయారు. మహిళలను ఇబ్బందులకు గురి చేయకుండా ఇళ్లస్థలాలు డాక్యుమెంట్లు పేరుతో జరుగుతున్న ప్రహసనానికి అధికారులు అడ్డుకట్ట వేయాలి.

రాజమండ్రి నుండి అయోధ్యకు.. ద్విచక్ర వాహనాలపై ఇద్దరు యువకుల ప్రయాణం

- జెండా ఊపి వీరి యాత్రను ప్రారంభించిన ఎంపీ భరత్
- యువత దేశాభివృద్ధికి ముందుకు రావాలి:ఎంపీ

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

దక్షిణ కాశీగా పేర్గాంచిన రాజమండ్రి పవిత్ర గోదావరి పుష్కర్ ఘాట్ నుండి అయోధ్య బాల రాముని దర్శనానికి బైక్స్ పై బయల్దేరుతున్న యువకులిద్దర్ని రాజమండ్రి ఎంపీ భరత్ అభినందించారు. వారి ప్రయాణం దిగ్విజయం కావాలని, ఆ రాముడే మీ వెంట ఉంటాడని అన్నారు. బుధవారం ఉదయం నగరంలోని పుష్కర్ ఘాట్ వద్ద 'జై శ్రీరామ్' నినాదాల మధ్య ఈ యువకుల బైక్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో ఎంపీ భరత్ పర్యటనకు సంబంధించి వివరాలను ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులలో అయోధ్య చేరుకుంటామని ఆ యువకులు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు, మిత్రులతో మాట్లాడటమే కాకుండా 'యూ ట్యూబ్' ద్వారా ప్రజలకు తమ ప్రయాణ వివరాలు తెలియ జేస్తుంటామని తెలిపారు. తాడేపల్లిగూడెంకు చెందిన ప్రణీత్ బైక్ పై ముంబాయి, కర్ణాటక వెళ్ళగా..,కాకినాడకు చెందిన తేజ్ తరుణ్ 19 రాష్ట్రాలు పర్యటించి వచ్చినట్లు ఎంపీ భరత్ కు తెలిపారు. వీరిద్దరూ 'గోదావరబ్బాయి' యూట్యూబ్, నేషనల్ ఈవెంట్స్ బైక్ రైడింగ్స్ లో గా పాల్గొన్నట్టు చెప్పారు. అన్ని రకాల రక్షణ చర్యలు, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ బైక్స్ పై పర్యటించడం తమకు అలవాటని తెలిపారు. రాజమండ్రి నగర రూపురేఖలు మార్చిన మీరు ఎమ్మెల్యేగా గెలవాలని అయోధ్యలో రాముడిని కోరనున్నట్టు ఎంపీ భరత్ కు తెలిపారు. బైక్స్ పై అయోధ్య వెళుతున్న ఈ యువకులను ఎంపీ అభినందించారు. దేశ జనాభాలో 60 శాతం మంది యువకులు ఉన్నారని, వీరంతా దేశ పటిష్టతకు, దేశాభివృద్ధికి అడుగులు ముందుకు వేయాలన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానంలో నిలిచిన యువతను స్ఫూర్తిగా తీసుకొని ఆ దిశగా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకుల తల్లిదండ్రులు, స్నేహితులు, నగర వాసులు, వైసీపీ శ్రేణులు, రామ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బైక్ రైడర్స్ కు 'ఆల్ దీ బెస్ట్' చెప్పారు.

బీసీలను చంద్రబాబు హయాంలో బానిసలుగా చూసారు

- సీఎం వై ఎస్. జగన్మోహనరెడ్డి పాలనలో బీసీలు ఆత్మ గౌరవ రక్షణతో జీవిస్తున్నారు.
- బీసీలు సమాజానికి వెన్నెముక,ప్రతి హామీని అమలు చేసి నిరూపించిన నేత సీఎం జగన్
- 14 ఏళ్ళు సీఎం గా ఉన్న చంద్రబాబు బీసీలను ఎదగనివ్వలేదు.
- బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని చంద్రబాబుకు డిక్లరేషన్ ఇచ్చే నైతిక హక్కు లేదు.
- నాడు ఎన్టీఆర్ ఆశయంతో పని చేస్తే నేడు చంద్రబాబు అత్యాశతో పని చేస్తున్నాడు.
- 2014 ఎన్నికలలో 142 హామీలను బీసీలకు ఇచ్చి ఒకటి కూడా చంద్రబాబు అమలు చేయలేదు.

బీసీలను చంద్రబాబు హయాంలో బానిసలుగా చూసారు
- సీఎం వై ఎస్. జగన్మోహనరెడ్డి పాలనలో బీసీలు ఆత్మ గౌరవ రక్షణతో జీవిస్తున్నారు.
- బీసీలు సమాజానికి వెన్నెముక,ప్రతి హామీని అమలు చేసి నిరూపించిన నేత సీఎం జగన్
- 14 ఏళ్ళు సీఎం గా ఉన్న చంద్రబాబు బీసీలను ఎదగనివ్వలేదు.
- బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని చంద్రబాబుకు డిక్లరేషన్ ఇచ్చే నైతిక హక్కు లేదు.
- నాడు ఎన్టీఆర్ ఆశయంతో పని చేస్తే నేడు చంద్రబాబు అత్యాశతో పని చేస్తున్నాడు.
- 2014 ఎన్నికలలో 142 హామీలను బీసీలకు ఇచ్చి ఒకటి కూడా చంద్రబాబు అమలు చేయలేదు.

సప్లై కంపెనీ సామాన్లు పాక కాలిపోయినది



కొత్తపేట మార్చి 5. విశ్వం వాయిస్ న్యూస్.

ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామంలో పశువుల ఆసుపత్రి పక్కన ఉన్నటువంటి పాక తగలబడి అందులో ఉన్న 1 టాటా ఏ సి,3 జనరేటర్లు,1మోపెడ్, టెంట్లు బల్లలు పూర్తిగా కాలిపోయిన ఘటనపై కేసు నమోదు చేసిన ఆత్రేయపురం పోలీసులు. పేరవరం గ్రామానికి చెందిన చిట్టురి ఊ దరాజు యొక్క సప్లై కంపెనీ సామాన్లు గల పాక కాలిపోయినది. ఫిర్యాదుదారునికి ఇద్దరు పిల్లలు సంతానం సప్లై కంపెనీ పక్కనే తన సొంత ఇల్లు ఉంది. సదురు ఫిర్యాదు దారుడు సప్లై కంపెనీలో సామాన్లు అద్దెకి ఇచ్చి జీవనోపాధి పొందుతున్నాడు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపినారు.

36వ డివిజన్ వైసీపీ ఇంఛార్జి గా గుంటముక్కల రాజు నియామకం

- పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి వెల్లడి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజమండ్రి నగరంలో పార్టీ పటిష్టతకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర శాఖ మరిన్ని చర్యలు తీసుకుంటోంది. మంగళ వారం నగరంలోని 36వ డివిజన్ ఇంఛార్జిగా గుంట ముక్కల రాజు ను నియమిస్తూ వైఎస్సార్సీపీ నగర శాఖ అధ్యక్షుడు అడపా శ్రీహరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ విషయాన్ని ఒక ప్రకటనలో అయన తెలిపారు.రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ సూచనల మేరకు డివిజన్లలో పార్టీ కొరకు పూర్తి స్థాయిలో వర్క్ చెయ్యాలి,ఈ నియామకం తక్షణం అమల్లోకి వస్తుందని, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని, రేపు జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి రాజు కృషి చెయ్యాలి అని అడపా శ్రీహరి పిలుపునిచ్చారు.ఇన్చార్జిగా నియమితులు అయిన గొట్టుముక్కల రాజు మాట్లాడుతూ మా వార్డ్ లో భరత్ రామ్ విజయానికి శక్తి వంచన లేకుండా చేసి అత్యధిక మెజారిటీ తో విజయం అందిస్తాము అని రాజు ఒక ప్రకటనలో అన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ, ఎమ్మెల్సీ ఇజ్రాయెల్

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :



అల్లవరం మండలం కొమరగిరి పట్నం గ్రామ పంచాయితీ పరిధి సీతారామ పురం ఏరియాకి సంబందించి జల జీవన్ మిషన్ నుంచి మంజూరు అయిన 20 కె ఎల్ ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకు నకు బుధవారం రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పినిపే విశ్వరూప్ మరియు అమలాపురం పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ చే శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. కార్యక్రమం నందు సర్పంచ్ రాకాపు విజయ లక్ష్మి వారు, ఎంపీపీ ఇళ్ల శేగిరిరావు , జడ్పీటీసీ కొనుకు గౌతమి , రుద్రరాజు నానిరాజు అమలాపురం వైస్ ఛైర్మన్, పలువురు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, బాలరాజు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్లవరం మండలం, సామంతకుర్రు పంచాయతీ నక్కారామేశ్వరంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తో కలిసి అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలు పోలీసులు కవాత్

కాట్రేనికోన విశ్వం వాయిస్ న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సమస్యాత్మక ప్రాంతాలలో ఓటర్లకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేంద్ర బలగాలు పోలీసులు కాట్రేనికోన కందికుప్ప పల్లంకురు బలిసితిప్ప చెయ్యేరు గ్రామాలలో కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండయ్య మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేది పోలీసులే కాదు ప్రజలు కూడా భాగస్వాములని ఎన్నికల నేపథ్యంలో ప్రజలను భయభ్రాంతులను చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి వివరాలు పోలీస్ వారికి తెలియచేయాలని గ్రామాలలో పార్టీల కోసం గొడవలు పెట్టుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు ఈ కవాతులో కేంద్ర బలగాలు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సూర్యప్రకాష్

రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్

వెంకటాయపాలెంలో ఎస్సీ పేటలో ఇటీవల మరణించిన తాతపూడి పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన సంతాపం తెలియజేసిన పిల్లి సూర్యప్రకాష్. అలాగే ఇటీవల వెన్నుముక ఆపరేషన్ చేయించుకుని కోలుకున్న వైసీపీ కార్యకర్త యార్లగడ్డ చిట్టయ్యను కలసి ఆరోగ్యం యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం ఈకుటుంబాలకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈకార్యక్రమంలో యల్లమిల్లి సతీష్ కుమారి,ఏపీఐడిసి డైరెక్టర్ వాసం శెట్టి శ్యామ్,సచివాలయ కన్వీనర్లు దడాల రవికుమార్,యనమదల గోవిందరాజు,గుబ్బల రాఘవ,మందపల్లి మోషే మరియు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు అందజేశారు.

58 ఓ హెచ్ ఎస్ ఆర్ టాంక్ లు శుభ్రం

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు అల్లవరం మండలం లో 21 గ్రామ పంచాయతీల లో గల 58 ఓ హెచ్ ఎస్ ఆర్ టాంక్ లు బుధవారం ఉదయం నుండి ప్రారంభించి నిలువ నీటిని బయటకు పంపి బ్లీచింగ్ ద్రావణం తో శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ ప్రత్యేక అధికారి చంటి బాబు, మండల ప్రత్యేక అధికారి కె.మూర్తి , ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహాశిల్దార్ సునీల్ కుమార్, ఈఓ ఆ ర్డి సత్యనారాయణ మూర్తి మండలంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి వడ్డి గంగ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ రూల్స్

వాహనాలు దారి మళ్ళింపు

విశ్వం వాయిస్ న్యూస్

రామచంద్రాపురం డి ఎస్ పి ఉత్తర్వుల ప్రకారం కోటిపల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సంధర్భంగా 07-03-2024 తేది రాత్రి 9:00గంటలనుండి 09-03-2024 తేది వరకు భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని మరియు వాహనాలనుభక్తుల సౌకర్యార్థం ఈక్రింది సూచించిన విధంగా వాహనములు ప్రవేసించే మార్గములను దారి మళ్ళించడమైనది. రావులపాలెం నుండి యానం ఏటిగట్టు మీదుగా పోవు వాహనములు అన్నీ కూళ్ళ గ్రామము దుర్గమ్మ గుడి దగ్గర వంతెన మార్గము వైపుగా అనగా పామర్రు,గంగవరం గ్రామాల వైపుగా వాహనములను దారి మరలిస్తున్నాము.యానం నుండి రావులపాలెం ఏటిగట్టు మీదుగా పోవు వాహనములు అన్నీ కోట గ్రామము నుండి గంగవరం,పామర్రు గ్రామాల వైపుగా దారి మరలిస్తున్నాము. కాకినాడ నుండి అమలాపురం వైపుగా గోదావరి పంటి మీద ప్రయాణం చేయు వాహనములు పాత కోట ఏటిగట్టు,దంగేరు గ్రామం వైపుగా యానం నుండి దారి మరలిస్తున్నాము. అమలాపురం నుండి కాకినాడ వైపుగా గోదావరి పంటి మీద ప్రయాణం చేయు వాహనములు ముక్తేశ్వరం నుండి యానం వైపుగా దారి మరలిస్తున్నాము.కావున ప్రయాణికులు గమనించి పోలీసు వారికి సహకరించవలసినదిగా కోరుతున్నాము.

సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం

రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ సంబంధించి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి హాజరైన రామచంద్రపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సోషల్ మీడియా సభ్యులందరిని ఉదేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న నిజమైన అభివృద్ధి ఫలాల పథకాల గురించి ప్రతి గడపగడపకు చేరువయ్యేలా సోషల్ మీడియా వేదికగా ప్రచురించాలని ఆయన తెలిపారు.అలానే రామచంద్రపురం నియోజకవర్గంలో పార్టీ తరుపున జరుగుతున్న కార్యక్రమాలన్నీ ప్రజలు అర్థం చేసుకునే విధంగా మరియు రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా విభాగంలో పనిచేస్తున్న అందరూ వివాదాలకు తావులేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస రాజు,మరియు సోషల్ మీడియా పాటి శివ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు మరియు సోషల్ మీడియా ప్రతినిధులు,వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

కరప, విశ్వంవాయిస్ న్యూస్: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి బుధవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. మండల కేంద్రం కరప నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామగ్రిని కాకినాడ ఆచార్య జూనియర్ కళాశాల యాజమాన్యం సమకూర్చిన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు 244మందికు కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు సాదే లోహిదాస్, కె.వీర్రాజు, ఇన్చార్జ్ హెచ్ఎం బి. స్వర్ణరాణి, ఉపాధ్యాయులు టేకుమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగర కన్య 'పింక్ గులాబీ'

అవతార్ సాగర కన్య శిల్పాశెట్టి ఇటీవల 'ది పోలీస్ ఫోర్స్' సిరీస్ లో నటించిన సంగతి తెలిసిందే. ఇందులో పవర్‌ఫుల్ లేడీ కాప్ గా శిల్పాజీ నటించారు రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో సిద్ధార్థ్ మల్హోత్రా, వివేక్ ఒబేరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సిరీస్ లో శిల్పా శెట్టి నటనకు గొప్ప పేరొచ్చింది. మరోవైపు శిల్పా శెట్టి బుల్లితెర హోస్ట్ గా, రియాలిటీ షోల జడ్జిగాను చెప్పుకోదగ్గ ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ఫ్యాషన్ ఈవెంట్లలోను సందడి చేస్తున్నారు. గడిచిన రెండేళ్లలో శిల్పా శెట్టి తన భర్తపై వచ్చిన ఆరోపణల కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. అయితే అన్నిటి నుంచి బయటపడి నెమ్మదిగా కెరీర్ పై శ్రద్ధ వహించిన శిల్పా శెట్టి బుల్లితెర రంగంలో తన హవా తగ్గకుండా కంబ్యాక్ అవ్వడంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అంతేకాదు తాను పిల్లల దుస్తుల శ్రేణి వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నానని తెలిపారు. శిల్పాశెట్టికి చెందిన సంస్థ భాగస్వామ్యంలో సొంత లేబుల్ ని తీసుకువస్తుంది. 'జిప్ జాప్ జూప్' వ్యవస్థాపకురాలు అష్మికా సాద్‌తో కలిసి పిల్లలు యువతరం ఫ్యాషన్ కి సంబంధించిన దుస్తుల రంగంలో శిల్పా శెట్టి ప్రవేశించనుంది. గత రాత్రి చేసిన షో నుంచి ఫోటోషుట్ ఇది. తాను వర్క్ మోడ్ లో ఉన్నానని కూడా శిల్పా శెట్టి వెల్లడించారు. ఈ ఫోటోషుట్ లో శిల్ప చాలా అద్భుతంగా కనిపిస్తోంది..ఆల్ ది వెరీ బెస్ట్! అంటూ అభిమానులు తనను ప్రశంసించారు. శిల్పాశెట్టి నయా 'పింక్ గులాబీ అవతార్' ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా మారింది.



కూల్ కూల్‌గా...

నుష్రత్ భరుచ్చా ఉత్సాహభరితమైన వేసవి క్షణాలను కూల్ కూల్‌గా ఆస్వాదిస్తున్నారు. స్టైలిష్ క్యాప్‌తో పూర్తి పసుపు రంగు మ్యాక్సీ డ్రెస్‌లో వాహ్వా అనేలా మంచి ఫోజ్‌తో అందిరనీ ఆకర్షిస్తున్నారు. ఫ్రెష్ జ్యూస్‌ని సిప్ చేస్తూ.. చల్ల చల్లగా ఎండను ఆస్వాదిస్తున్నారు. ఆమె జై సంతోషి మా (2006)తో ప్రారంభించి హిందీ చిత్రాలలోకి అడుగుపెట్టింది మరియు తర్వాత 2007లో జుబీన్ గార్గ్ రూపొందించిన "జిందగీ కహిం గమ్ హై" అనే మ్యూజిక్ వీడియోలో కనిపించింది. ఆమె తెలుగు సినిమా తాజ్ మహల్ (2010)తో ప్రాంతీయ సినిమాలను కూడా అన్వేషించింది.) మరియు సెవెన్ సిరీస్‌తో టెలివిజన్‌లో క్లుప్తంగా పనిచేశారు. హిందీ సినిమాలో దిబాకర్ బెనర్జీ మరియు ఏక్తా కపూర్ ల లవ్ సెక్స్ ఔర్ ధోఖా (2010)తో ఆమె పురోగతి సాధించింది. మోస్తరు విజయం సాధించినప్పటికీ, నుష్రత్ తన ప్రయాణాన్ని కొనసాగించింది, కార్తిక్ ఆర్యన్‌తో కలిసి లవ్ రంజన్ యొక్క ప్యార్ కా పంచనామా (2011) మరియు ఆకాష్ వాణి (2013)లో నటించింది.

క్రీడా వాయిస్

క్రికెట్ చరిత్రలో అత్యంత

వేగవంతమైన బంతి

మహిళల ఐపీఎల్ 2024 ఎడిషన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో నిన్న (మార్చి 5) జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ (సౌతాఫ్రికా) సంచలనం సృష్టించింది.

ఈ మ్యాచ్ మూడో ఓవర్‌లో షబ్నిమ్ మహిళల క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని సంధించింది. ఈ ఓవర్ రెండో బంతిని షబ్నిమ్ 132.1 కిమీ వేగంతో సంధించింది. మహిళల క్రికెట్ చరిత్రలో ఏ ఫార్మాట్‌లోనైనా ఇదే అత్యంత వేగవంతమైన బంతిగా రికార్డైంది. షబ్నిమ్ రికార్డును ఆమెనే బ్రేక్ చేసుకుంది. 2016లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో షబ్నిమ్ 128 కిమీ వేగంతో బంతిని సంధించింది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు మహిళల క్రికెట్‌లో ఇదే ఫాస్టెస్ట్ డెలివరీగా ఉండింది. 2022 వన్డే వరల్డ్‌కప్‌లో షబ్నిమ్ రెండు సార్లు 127 కిమీ వేగంతో బంతులను సంధించింది. తాజాగా తన పేరిట ఉండిన రికార్డును షబ్నిమ్ తనే బ్రేక్ చేసుకుంది. మహిళల క్రికెట్‌లో 130 కిమీలకు పైగా వేగంతో నమోదైన బంతి ఇదే కావడం మరో విశేషం?. ఇదిలా ఉంటే, షబ్నిమ్ ప్రపంచ రికార్డు ప్రదర్శనతో చెలరేగినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేయగా.. ఛేదనలో తడబడిన ముంబై 168 పరుగులకే పరిమితమై 29 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ?లో షబ్నిమ్ 4 ఓవర్లలో 46 పరుగులిచ్చి ఓ వికెట్ పడగొట్టింది.

గుజరాత్‌కు ఊరట

వరుసగా నాలుగు ఓటములకు బ్రేక్ బెంగళూరుపై 19పరుగుల తేడాతో గెలుపు లారా, మూనీ మెరుపు ఇన్నింగ్స్ ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)

న్యూఢిల్లీ: ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) గుజరాత్ జెయింట్స్‌కు ఊరట లభించింది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడి నిరాశలో ఉన్న గుజరాత్‌కు ఈ సీజన్‌లో తొలి గెలుపు లభించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలపై ఆ జట్టు 19 పరుగుల తేడాతో గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు లారా(76), మూనీ(85నాటౌట్) రాణించడంతో 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 199పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 180పరుగులే చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఓపెనర్లు లారా, మూనీ అదిరే ఆరంభాన్నిచ్చారు. తొలి వికెట్‌కు వీరు 13ఓవర్లలో 140పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బెత్ మూనీ (51 బంతుల్లో 85 నాటౌట్, 12 ఫోర్లు, 1 సిక్సర్), లారా వోల్వార్డ్ (45 బంతుల్లో 76, 13 ఫోర్లు) చెలరేగి ఆడారు. డబ్ల్యూపిఎల్‌లో ఏ వికెట్‌కు అయినా ఇది రెండో అత్యుత్తమ భాగస్వామ్యం. గత సీజన్‌లో ఢిల్లీ ఓపెనర్లు షఫాలీ వర్మ-మెగ్ లానింగ్‌లు ఇదే ఆర్సీబీతో మ్యాచ్‌లో 162 పరుగులు జోడించారు. తాజాగా లారా-మూనీలు 140 పరుగులు జతచేశారు. ఆ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో బెంగళూరు జట్టు వరుసగా వికెట్లను కోల్పోయి 199పరుగులు చేసింది. ఛేదనలో బెంగళూరు జట్టులో వారేహామ్(48), రీచా(30), మంధాన(24), పెర్రి(24), సోఫి డివైన్(23) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. చివర్లో లక్ష్యం భారీగా పెరిగిపోవడంతో 8వికెట్ల నష్టానికి 180పరుగులే చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెత్ మూనీకి లభించింది.

స్కోర్‌బోర్డు..

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: లారా (రనౌట్) ఏక్తా బిస్ట్/రీచా ఘోష్ 76, మూనీ (నాటౌట్) 85, లిచ్‌ఫీల్డ్ (రనౌట్) మంధాన/రీచా 18, గార్డినర్ (సి)సిమ్రన్ (బి)వారేహామ్ 0, హేమలత (స్టంప్) రీచా (బి)మోలినెక్స్ 1, వేదా కృష్ణమూర్తి (రనౌట్) ఏక్తా బిస్ట్/రీచా ఘోఓష్ 1, బ్రైస్ (నాటౌట్) 1, అదనం 17. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 199పరుగులు.

వికెట్ల పతనం: 1/140, 2/192, 3/192, 4/195, 5/198

బౌలింగ్: సోఫీ డివైన్ 3-0-37-0, రేణుక 4-0-34-0, మోలినెక్స్ 4-0-32-1, వారేహామ్ 4-0-36-1, ఏక్తా బిస్ట్ 3-0-31-0, శోభన 1-0-11-0, ఎలీసా పెర్రి 1-0-15-0.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: మేఘన (రనౌట్) లారా/మూనీ 4, మంధాన (ఎల్‌బి)గార్డినర్ 24, ఎలీసె పెర్రి (సి)మూనీ (బి)బ్రైస్ 24, సోఫి డివైన్ (బి)తనూజ 23, రీచా ఘోష్ (సి)మేఘన (బి)గార్డినర్ 30, వారేహామ్ (రనౌట్) లారా/మేఘన 48, మోలినెక్స్ (రనౌట్) లిచ్‌ఫీల్డ్/మేఘన 3, సిమ్రన్ (నాటౌట్) 1, ఏక్తా బిస్ట్ (నాటౌట్) 12, అదనం 11. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 180పరుగులు.

వికెట్ల పతనం: 1/31, 2/42, 3/76, 4/96, 5/129, 6/163, 7/167, 8/180

బౌలింగ్: గార్డినర్ 4-0-23-2, బ్రైస్ 4-0-26-1, తనూజ 4-0-43-1, మేఘన 4-0-42-0, మన్నత్ 1-0-10-0, శబ్నమ్ 3-0-27-0

రెండో రౌండ్‌కు లక్ష్యసేన్

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్750

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ సూపర్750 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్ శుభారంభం చేశాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో లక్ష్యసేన్ మూడుసెట్ల హోరాహోరీ పోరులో లక్ష్యసేన్ 15-21, 21-15. 21-3 తేడాతో జపాన్ ఆటగాడు కాంత సునేయమను చిత్తు చేశాడు. అయితే, ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్‌కు తొలి గేమ్‌లో ప్రత్యర్థి షాకిచ్చాడు. 8-5తో ఆధిక్యంలోకి కొనసాగిన లక్ష్యసేన్ ఆ తర్వాత పట్టు కోల్పోయి గేమ్‌ను చేజార్చుకున్నాడు. తొలి గేమ్ తర్వాత లక్ష్యసేన్ అద్భుతంగా పుంజుకున్నాడు. వరుసగా రెండు గేమ్‌లను ఏకపక్షంగా గెలుచుకున్నాడు. లక్ష్యసేన్ జోరు ముందు ప్రత్యర్థి నిలువలేకపోయాడు. మరోవైపు, యువ ఆటగాడు ప్రియాన్స్ రజావత్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. టాప్ సీడ్, డెన్మార్క్ స్టార్ విక్టర్ అక్సెల్సెన్ చేతిలో 21-8, 21-15 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్, మహిళల డబుల్స్‌లో ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com